# నవతరం

నేటితరం కోసం...

హైదరాబాద్ | ఆదివారం, జనవరి 11, 2026 | సంపుటి:11 | సంచిక : 262 | పేజీలు: 8 | వెల : రూ.5




సంక్రాంతి ప్రయాణికులకు షాక్!

## జగన్‌కు నాగరికత గురించి తెలిస్తే

# ఇలాంటి ప్రచారం చేయరు




- జగన్‌కు నాగరికత గురించి తెలిస్తే నదులపై దుష్ప్రచారం చేయరని వ్యాఖ్యలు
- రెండు తెలుగు రాష్ట్రాలు నీటి కోసం గొడవ పడొద్దన్న చంద్రబాబు
- పట్టిసీమతోనే రాయలసీమలో ఉద్యాన రంగం అభివృద్ధి చెందిందని వెల్లడి
- గత ప్రభుత్వం రూ.900 కోట్ల బిల్లులు చేసుకుందని ఆరోపణ
- రాజధానిపై వైసీపీ ఇంకా విషం చిమ్ముతోందని విమర్శ

మాజీ ముఖ్యమంత్రి జగన్‌కు నాగరికత గురించి తెలిస్తే నదుల గురించి ఇలా దుష్ప్రచారం చేయరని, అసలు సింధు నాగరికత ఎలా ఏర్పడిందో తెలుసుకుంటే మంచిదని ముఖ్యమంత్రి చంద్రబాబు హితవు పలికారు. ప్రపంచ ప్రఖ్యాత నగరాలైన దేశ రాజధాని ఢిల్లీ, లండన్ వంటివన్నీ నదీ తీరాల వెంబడే అభివృద్ధి చెందాయన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. నదీ గర్భం (తీఅజవతీ ఎవం), నదీ పరివాహక ప్రాంతం (తీఅజవతీ ఝంఅఅ)కు కనీస తేడా తెలియకుండా వైసీపీ నేతలు మాట్లాడుతున్నారని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు తమకు బుద్ధి చెప్పినా రాజధాని విషయంలో ఇప్పటికీ విషం చిమ్మడం మానలేదని విమర్శించారు. శనివారం అమరావతిలోని ఎన్టీఆర్ భవన్‌లో మీడియాతో చిట్ చాట్ లో మాట్లాడిన చంద్రబాబు, పలు కీలక అంశాలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు.నీటి విషయంలో రెండు తెలుగు రాష్ట్రాల మధ్య గొడవలు పడితే అంతిమంగా నష్టపోయేది తెలుగు ప్రజలేనని

- మిగతా 2వ పేజీలో



## నోబెల్‌పై మచాడో సంచలన ప్రకటన

- ట్రంప్‌తో పంచుకోవాలన్న ప్రతిపాదన
- మదురో అరెస్టుకు ట్రంప్‌కు కృతజ్ఞత
- మచాడో ఆఫర్‌పై ట్రంప్ స్పందన
- పంచుకోవడం కుదరదన్న నోబెల్ కమిటీ
- ప్రపంచ రాజకీయాల్లో చర్చ

2లో

## అమరావతిని జగన్ వ్యతిరేకించలేదు..

- ఎవరూ లేని ప్రాంతంలో కడుతున్నారనే చెప్పారు
- రాష్ట్ర ప్రయోజనాలను కూటమి ప్రభుత్వం దెబ్బతీస్తోందన్న సజ్జల
- లక్ష కోట్ల బడ్జెట్ సాధ్యం కాదని 2019లోనే జగన్ చెప్పారని వెల్లడి
- అమరావతి టెండర్లను కొన్ని కంపెనీలకే ఇచ్చారని ఆరోపణ



2లో

## నాపై ఇలాంటి అబండాలు వేయడం కరెక్ట్ కాదు

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- మహిళా కలెక్టర్‌పై తప్పుడు కథనాలను తీవ్రంగా ఖండించిన మంత్రి
- ఐఏఎస్ బదిలీలు మంత్రుల చేతుల్లో లేవు -- స్పష్టీకరణ
- మహిళా అధికారులను మానసికంగా వేధించడం సరికాదన్న కోమటిరెడ్డి
- తెలంగాణ ఉద్యమ త్యాగాలను గుర్తు చేసిన మంత్రి
- తప్పుడు వార్తలపై దర్యాప్తు, లీగల్ యాక్షన్‌కు హెచ్చరిక



# దావోస్ వేదికగా తెలంగాణ రైజింగ్ 2047 గ్లోబల్ విజన్

- 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక లక్ష్యానికి దిశానిర్దేశం
- వరల్డ్ ఎకనామిక్ ఫోరం--2026లో తెలంగాణ వ్యూహం
- CURE ప్రణాళిక -- హెల్త్‌కేర్, లైఫ్ సైన్సెస్ ఫోకస్
- PURE ప్రణాళిక -- గ్రీన్, సస్టెయినబుల్ అభివృద్ధి
- RARE ప్రణాళిక -- అడ్వాన్స్‌డ్ టెక్నాలజీకి ప్రాధాన్యం
- పెట్టుబడుల గ్రౌండింగ్, అమలుపై కఠిన పర్యవేక్షణ

2లో

రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి దీర్ఘకాలిక దిశానిర్దేశం చేసే పెట్టుబడులను ఆకర్షించడమే ప్రధాన లక్ష్యంగా, స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరగనున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరం--2026 సదస్సులో తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌ను ప్రపంచ వేదికపై బలంగా ప్రతిష్ఠించాలని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు అధికార యంత్రాంగానికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలనే సంకల్పంతో రూపొందించిన ఈ విజన్ డాక్యుమెంట్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల స్థాయికి

## శాంతి భద్రతల పరిరక్షణలో రాజీపడొద్దు..

- శాంతి భద్రతల పరిరక్షణ వ్యవహారంలో కఠినంగా వ్యవహరించాలి..
- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కీలక సూచనలు
- మతాల మధ్య చిచ్చుపెట్టాలని చూసే శక్తులతో జాగ్రత్త.. పవన్ కీలక సూచనలు..



మతాల మధ్య చిచ్చు పెట్టే శక్తులతో అప్రమత్తంగా ఉండాలి అంటూ కీలక సూచనలు చేశారు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. కాకినాడలోని ఎస్పీ కార్యాలయంలో పోలీస్ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన ఆయన.. మతాల మధ్య చిచ్చు పెట్టాలని చూసే శక్తుల పట్ల పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో ఎలాంటి

# అయోధ్యలో నాన్-వెజ్ డెలివరీ నిషేధం

- 15 కిలోమీటర్ల పరిధిలో ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీకి ఆంక్షలు
- హోటళ్లు, హోమ్‌స్టేలకు తీవ్ర హెచ్చరికలు
- ఫుడ్ డెలివరీ సంస్థలకు స్పష్టమైన ఆదేశాలు
- రామ్ పథ్ మార్గంలో మద్యం నిషేధం అమలుపై సందేహాలు
- అయోధ్యలో నాన్-వెజ్ డెలివరీ నిషేధం

2లో



## జగన్‌కు నాగరికత గురించి తెలిస్తే ఇలాంటి ప్రచారం చేయరు

(మొదటి పేజీ తరువాయి)

చంద్రబాబు స్పష్టం చేశారు. "రెండు తెలుగు రాష్ట్రాలు బాగుండేలా చూడటం తప్పెలా అవుతుంది? తెలంగాణతో కలిసి సహకరించుకుని మిగులు జలాలను సద్వినియోగం చేసుకుంటే రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయి" అని సూచించారు. నీటిని సమర్థవంతంగా వాడుకోవడం వల్లే రాయలసీమ స్వరూపం మారిందని, పట్టిసీమ ప్రాజెక్టు ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ అని గుర్తుచేశారు. ఆ ప్రాజెక్టు ఫలితంగానే రాయలసీమలో ఉద్యాన విస్తీర్ణం గణనీయంగా పెరిగిందని, ప్రస్తుతం దేశంలోనే ఉద్యాన (హార్టికల్చర్) రంగంలో ఏపీ మొదటి స్థానంలో ఉందని గర్వంగా చెప్పారు. రానున్న పదేళ్లలో ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థానానికి చేరుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం కేవలం స్వార్థ రాజకీయాల కోసం రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేయకుండా ఆపేసిందని చంద్రబాబు తీవ్రంగా విమర్శించారు. 2020లో కేవలం మట్టి పనులు చేసి రూ.900 కోట్ల బిల్లులు చేసుకున్నారని ఆరోపించారు. తమ ప్రభుత్వ హయాంలో నీటి విషయంలో రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని, ఎవరితోనూ రాజీపడే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. రాబోయే రెండేళ్లలో రాష్ట్రంలో నీటి కొరత అనేదే లేకుండా చూసేందుకు పక్కా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చంద్రబాబు భరోసా ఇచ్చారు.

## దావోస్ వేదికగా తెలంగాణ రైజింగ్ 2047 గ్లోబల్ విజన్

(మొదటి పేజీ తరువాయి)

చేర్చే మహత్తర లక్ష్యాన్ని ప్రతిపాదిస్తుందని ముఖ్యమంత్రి గారు పునరుద్ఘాటించారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా రూపుదిద్దుకున్న క్యూర్ (జఖ=జు), ప్యూర్ (ఌఖ=జు), రేర్ వంటి వినూత్న ప్రణాళికలు తెలంగాణ భవిష్యత్తు ఆర్థిక రూపురేఖలను నిర్ధారించనున్నాయని, వాటిని దావోస్ వేదికగా ప్రపంచ దేశాల పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలకు సమగ్రంగా వివరించాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన అనంతరం గడిచిన రెండేళ్ల కాలంలో దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సుల ద్వారా రాష్ట్రానికి లభించిన పెట్టుబడి హామీలు, అవగాహనా ఒప్పందాలు (వీశీఖం), పెట్టుబడి ప్రతిపాదనల అమలు స్థితిగతులపై ముఖ్యమంత్రి గారు సమగ్ర సమీక్ష నిర్వహించారు. అలాగే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్--2025 ద్వారా రాష్ట్రం ఆకర్షించిన పెట్టుబడులు ఇప్పటివరకు ఎంతవరకు గ్రౌండింగ్‌కు వచ్చాయి, ఎన్ని ప్రాజెక్టులు కార్యరూపం దాల్చాయి, ఇంకా ఎలాంటి ప్రతిపాదనలు వివిధ దశల్లో ఉన్నాయనే అంశాలపై అధికారుల నుంచి విపులమైన నివేదికలను కోరారు. పెట్టుబడుల ఆకర్షణలో తెలంగాణ ఇప్పటికే సాధించిన విశ్వసనీయత, స్థిరమైన పాలన, మౌలిక వసతులు, మానవ వనరులు, అనుకూల పారిశ్రామిక విధానాలు వంటి బలాలను మరింత సమర్థవంతంగా వినియోగించుకోవాలని, తద్వారా మూడంచెల ఆర్థిక వృద్ధి (ప్రాథమిక, ద్వితీయ, తృతీయ రంగాలు) వేగవంతం కావాలని ముఖ్యమంత్రి గారు సూచించారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌లో భాగంగా రూపొందించిన క్యూర్ (జఖ=జు) ప్రణాళిక ఆరోగ్య రంగం, జీవ విజ్ఞాన శాస్త్రాలు, ఫార్మాస్యూటికల్స్, బయోటెక్నాలజీ, మెడికల్ డివైసెస్ వంటి రంగాల్లో ప్రపంచ స్థాయి పెట్టుబడులను ఆకర్షించడంపై దృష్టి సారిస్తుందని ముఖ్యమంత్రి గారు వివరించారు.

## సంక్రాంతి ప్రయాణికులకు షాక్

- పండుగ రద్దీని సొమ్ము చేసుకుంటున్న ప్రైవేట్ ట్రావెల్స్
- రెండు, మూడు రెట్లు పెరిగిన టికెట్ ధరలు
- రైళ్లు--ఆర్టీసీలో టికెట్లు ఖాళీ, ప్రైవేట్ బాట తప్పని పరిస్థితి
- ప్రత్యేక బస్సులు నడుపుతున్న టీజీఎస్ఆర్టీసీ
- రైళ్లు, రహదారుల్లో భారీ రద్దీ -- 9 లక్షల వరకు తరలింపు అంచనా

సంక్రాంతి పండగను కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకోవాలనే ఉత్సాహంతో ఊర్లకు వెళ్లే ప్రయాణికులకు ఈసారి ప్రైవేట్ ట్రావెల్స్ పెద్ద షాక్ ఇస్తున్నాయి. పండగ రద్దీని తమకు అనుకూలంగా మలుచుకున్న ప్రైవేట్ బస్ ఆపరేటర్లు టికెట్ ధరలను ఇష్టారాజ్యంగా పెంచి వసూలు చేస్తున్నారు. హైదరాబాద్ నుంచి విజయవాడ, విశాఖపట్నం, రాజమహేంద్రవరం, బెంగళూరు వంటి ప్రధాన మార్గాల్లో రైళ్లు, ఆర్టీసీ బస్సుల్లో టికెట్లు పూర్తిగా బుక్ కావడంతో ప్రయాణికులు తప్పనిసరిగా ప్రైవేట్ ట్రావెల్స్‌ను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. సంక్రాంతి ముందురోజులు అయిన 10, 11 తేదీల్లో ప్రైవేట్ బస్సులకు డిమాండ్ అత్యధికంగా ఉంది. ఆ తరువాత రోజుల్లోనూ ప్రయాణాల సంఖ్య భారీగానే కొనసాగుతుండటంతో ప్రైవేట్ ఆపరేటర్లు ఛార్జీలను రెండు, మూడు రెట్లు వరకు పెంచేశారు. ఆర్టీసీ ప్రత్యేక బస్సుల్లో అదనపు ఛార్జీలు గరిష్టంగా 50 శాతం మించకపోయినా, ప్రైవేట్ ట్రావెల్స్ మాత్రం ప్రయాణికులపై భారీ భారం మోపుతున్నాయి. హైదరాబాద్--విశాఖపట్నం రూట్‌లో ఆర్టీసీ టికెట్ ధర రూ.1,889 కాగా, ప్రైవేట్ బస్సుల్లో అదే టికెట్ రూ.5,000 నుంచి రూ.5,998 వరకు పలుకుతోంది. ప్రైవేట్ స్లీపర్ బస్సుల్లో అయితే ఒక్కో బెర్త్ ధర రూ.6,988 వరకు చేరింది. హైదరాబాద్--రాజమహేంద్రవరం మార్గంలో ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సులో టికెట్ ధర రూ.1,082 కాగా, ఆర్టీసీ స్లీపర్ బస్సులో రూ.2,888గా ఉంది. అదే ప్రైవేట్ స్లీపర్ బస్సుల్లో టికెట్ ధర రూ.5,990 వరకు వసూలు చేస్తున్నారు. హైదరాబాద్--విజయవాడ రూట్‌లో ఆర్టీసీ సీటర్ బస్సులో టికెట్ ధర రూ.440 మాత్రమే ఉండగా, ప్రైవేట్ బస్సుల్లో రూ.1,750 నుంచి రూ.1,799 వరకు వసూలు చేస్తున్నారు. స్లీపర్ బస్సుల్లో సౌకర్యాన్ని బట్టి రూ.3,500 నుంచి రూ.5,999 వరకు ధరలు నిర్ణయించారు. హైదరాబాద్--బెంగళూరు రూట్‌లో ఆర్టీసీ స్లీపర్ టికెట్ రూ.1,206 కాగా, ప్రైవేట్ బస్సుల్లో రూ.2,799 నుంచి రూ.6,899 వరకు వసూలు చేస్తున్నారు. ఈ పరిస్థితిపై రవాణా శాఖ స్పందించడం లేదని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు.




# అయోధ్యలో నాన్-వెజ్ డెలివరీ నిషేధం

అయోధ్యలోని శ్రీరామ జన్మభూమి మందిరం పరిధిలో పవిత్రతను కాపాడాలనే ఉద్దేశంతో స్థానిక యంత్రాంగం కీలక నిర్ణయం తీసుకుంది. రామ మందిరానికి 15 కిలోమీటర్ల పరిధిలో మాంసాహార (నాన్-వెజ్) ఆహార పదార్థాల ఆన్‌లైన్ డెలివరీపై పూర్తిస్థాయి నిషేధం విధిస్తూ కఠిన ఉత్తర్వులు జారీ చేసింది. పవిత్ర పుణ్యక్షేత్రంగా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన అయోధ్యలో, ముఖ్యంగా 'పంచకోశి పరిక్రమ' మార్గం చుట్టుపక్కల ప్రాంతాల్లో మతపరమైన భావోద్వేగాలకు విరుద్ధంగా ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ సంస్థలు నాన్-వెజ్ ఆహారం సరఫరా చేస్తున్నాయనే అంశంపై పదేపదే ఫిర్యాదులు రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. భక్తులు, సాధువులు, స్థానికులు వ్యక్తం చేసిన ఆందోళనలను పరిగణలోకి తీసుకొని, ఆలయ పరిసరాల పవిత్రతను పరిరక్షించడమే ఈ నిషేధం వెనుక ప్రధాన ఉద్దేశమని యంత్రాంగం వెల్లడించింది.ఈరామ మందిరం ప్రారంభమైన తర్వాత అయోధ్యకు భక్తుల రాక భారీగా పెరిగిన విషయం తెలిసిందే. దేశం నలుమూలల నుంచి మాత్రమే కాకుండా విదేశాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో యాత్రికులు, పర్యాటకులు అయోధ్యకు వస్తున్నారు. ఈ నేపథ్యంలో హోటళ్లు, హోమ్‌స్టేలు, లాడ్జీలు, ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ సేవలు వేగంగా విస్తరించాయి. అయితే, పవిత్ర నగరంగా భావించే అయోధ్యలో మాంసాహారం, మద్యం వంటి వాటి విక్రయాలు మతపరమైన భావోద్వేగాలను దెబ్బతీస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా పంచకోశి పరిక్రమ మార్గంలో నివసించే వారు, పూజారులు, సాధువులు ఈ అంశంపై అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు అందజేశారు. పుణ్యక్షేత్ర పరిధిలో మాంసాహారం డెలివరీ అవుతుండటం ఆధ్యాత్మిక వాతావరణాన్ని కలుషితం చేస్తోందని వారు పేర్కొన్నారు. ఈ ఫిర్యాదులపై స్పందించిన అయోధ్య జిల్లా యంత్రాంగం, అసిస్టెంట్ ఫుడ్ కమిషనర్ మాణిక్ చంద్ర సింగ్ నేతృత్వంలో సమీక్ష నిర్వహించి, పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించింది. నిషేధం ఉన్నప్పటికీ కొన్ని ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా పర్యాటకులు, సందర్శకులకు నాన్-వెజ్ ఫుడ్ సరఫరా అవుతోందని అధికారుల దృష్టికి వచ్చింది. ముఖ్యంగా హోటళ్లకు, హోమ్‌స్టేలకు నేరుగా డెలివరీ అవుతున్న సందర్భాలు బయటపడటంతో, కేవలం దుకాణాలపైనే కాకుండా ఆన్‌లైన్ డెలివరీ సంస్థలపైనా చర్యలు తప్పవని యంత్రాంగం భావించింది. ఈ నేపథ్యంలోనే రామ మందిరానికి 15 కిలోమీటర్ల పరిధిలో నాన్-వెజ్ ఫుడ్ ఆన్‌లైన్ డెలివరీపై సంపూర్ణ నిషేధం విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయానికి అనుగుణంగా హోటళ్లు, రెస్టారెంట్లు, హోమ్‌స్టేలు, ఫుడ్ డెలివరీ కంపెనీలు, దుకాణదారులందరికీ అధికారికంగా సమాచారం అందజేశారు. నిబంధనలు ఉల్లంఘించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. "ఈ నిషేధం కేవలం కాగితాలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో కచ్చితంగా అమలు అయ్యేలా నిరంతర పర్యవేక్షణ ఉంటుంది" అని అసిస్టెంట్ ఫుడ్ కమిషనర్ మాణిక్ చంద్ర సింగ్ స్పష్టం చేశారు. అవసరమైతే ఆకస్మిక తనిఖీలు, ఆన్‌లైన్ ఆర్డర్ల ట్రాకింగ్, ఫుడ్ లైసెన్సుల రద్దు వంటి చర్యలకు కూడా వెనుకాడబోమని ఆయన తెలిపారు. అదేవిధంగా అయోధ్యలోని కొన్ని హోటళ్లు, హోమ్‌స్టేలు అతిథులకు మాంసాహారంతో పాటు మద్యం కూడా అందిస్తున్నట్లు తమకు సమాచారం అందిందని అధికారులు వెల్లడించారు. పవిత్ర నగరంగా గుర్తింపు పొందిన అయోధ్యలో ఇలాంటి చర్యలు సహించబోవమని స్పష్టం చేస్తూ, ఆయా యాజమాన్యాలకు తీవ్ర హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిపారు.

## అమరావతిని జగన్ వ్యతిరేకించలేదు..



వైసీపీ అధినేత జగన్ ఎప్పుడూ అమరావతిని వ్యతిరేకించలేదని... అమరావతి రైతుల పక్షానే ఆయన మాట్లాడారని ఆ పార్టీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను ఎలా దెబ్బతీస్తోందో ప్రజలు గమనించాలని కోరారు. చంద్రబాబు పాలన వల్ల ముఖ్యంగా రాయలసీమ ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని ఆరోపించారు. తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు చంద్రబాబు వద్ద సరైన సమాధానం లేదని విమర్శించారు. అదే సమయంలో జగన్ అమరావతి అంశంపై లేవనెత్తిన ప్రశ్నలకు ఇప్పటికీ ప్రభుత్వం సమాధానం చెప్పలేదని అన్నారు. అమరావతి రాజధాని నిర్మాణం పేరుతో తొలి దశలో 50 వేల ఎకరాలు ఇచ్చిన రైతులకు ఇప్పటివరకు సరైన న్యాయం చేయలేదని సజ్జల పేర్కొన్నారు. మొదటి దశ రైతుల సమస్యలను పరిష్కరించకుండానే రెండో దశ భూసేకరణకు వెళ్లడంపై ఆయన మండిపడ్డారు. ఇది తప్పుకాదా? అని ప్రశ్నించారు. రైతులకు ఇస్తున్న రిటర్న్ ప్లాట్లకు కనీస మౌలిక వసతులు కూడా లేవని, ఆ ప్లాట్ల వద్దకు వెళ్లేందుకు సరైన రోడ్లు కూడా ఏర్పాటు చేయలేదని ఆయన ఆరోపించారు. 50 వేల ఎకరాల్లో రాజధానిని అభివృద్ధి చేయాలంటే లక్ష కోట్ల రూపాయలు అవసరమవుతాయని, అప్పటి పరిస్థితుల్లో అంత భారీ పెట్టుబడి సాధ్యం కాదని జగన్ 2019లోనే చెప్పారని అన్నారు. ఇప్పుడు మరో 50 వేల ఎకరాలు సేకరిస్తే మొత్తం రెండు లక్షల కోట్ల వరకు ఖర్చు అవుతుందని తెలిపారు. అయినప్పటికీ ప్రభుత్వం ప్రాధాన్యతల ప్రకారం రైతులకు న్యాయం చేయడం లేదని విమర్శించారు. సచివాలయ భవనాలు 50 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మిస్తామని చెబుతున్నారని, కానీ తెలంగాణ అసెంబ్లీ కేవలం 10 లక్షల చదరపు అడుగులు మాత్రమే ఉండగా, పార్లమెంట్ కూడా సుమారు 7 లక్షల చదరపు అడుగులే అని పోల్చి చెప్పారు. ఒక్కో చదరపు అడుగుకు 12 వేల రూపాయల వరకు ఖర్చు చేస్తున్నారని, ఇది ప్రజాధనాన్ని వృథ చేయడమేనని సజ్జల వ్యాఖ్యానించారు. అమరావతి పేరుతో తమవాళ్లకు లాభాలు చేకూరుస్తూ దోచిపెడుతున్నారని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. రైతుల బాధలు పట్టించుకోకుండా ఇతర అంశాలపై మాత్రమే ప్రభుత్వం ప్రశ్నలు ఎదుర్కొంటోందన్నారు. రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్ట్ గురించి అడిగితే సమాధానాలు లేవని, కానీ అమరావతిపై రైతుల పక్షాన మాట్లాడితే ఇష్టం వచ్చినట్టు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు అమరావతిని 'మదర్ ఆఫ్ ఆల్ స్కామ్స్'గా మార్చారని వ్యాఖ్యానించారు. జగన్ అమరావతిలో స్థలం కొనుగోలు చేసి ఇల్లు కట్టుకున్నారని... చంద్రబాబు మాత్రం పదేళ్ల తర్వాత ఇప్పుడు ఇంటి నిర్మాణాన్ని ప్రారంభించారని సజ్జల ఎద్దేవా చేశారు. డీసెంట్రలైజేషన్ అన్నప్పటికీ జగన్ అమరావతిని పూర్తిగా వదిలిపెట్టలేదని... ఆయన మాటలను కూటమి నేతలు కావాలనే వక్రీకరిస్తున్నారని అన్నారు. అమరావతి టెండర్లలో కూడా కొన్ని కంపెనీలకే ప్రాధాన్యం ఇస్తున్నారని, గతంలో ఆరోపణలు ఎదుర్కొన్న సంస్థలకే మళ్లీ టెండర్లు కట్టబెడుతున్నారని విమర్శించారు. పదేళ్ల పాటు అమరావతిలో ఉండే అవకాశం ఉన్నప్పటికీ... హడావుడిగా అమరావతికి వచ్చారని అన్నారు.



## శాంతి భద్రతల పరిరక్షణలో రాజీపడొద్దు..

(మొదటి పేజీ తరువాయి)

రాజీ పడొద్దని పవన్ స్పష్టం చేశారు. లా అండ్ ఆర్డర్ నిర్వహణ పకడ్బందీగా ఉండాలని, నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. మతాల పేరుతో ప్రజల మధ్య విభేదాలు సృష్టించేందుకు ప్రయత్నించే శక్తులను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు పవన్ కల్యాణ్. ఉల్లంఘనలకు పాల్పడే వారు ఎంతటి వారైనా ఉపేక్షించకుండా చట్టప్రకారం కఠినంగా వ్యవహరించాలని పవన్ అధికారులకు స్పష్టం చేశారు. ప్రజల భద్రతే ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యత అని, శాంతియుత వాతావరణం కొనసాగాలంటే పోలీస్ శాఖ కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని అన్నారు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా శాంతి భద్రతలను కాపాడటంలో పోలీస్ యంత్రాంగం నిబద్ధతతో పనిచేయాలని కోరారు

## నోబెల్‌పై మచాడో సంచలన ప్రకటన

వెనెజువెలా రాజకీయ పరిణామాలు ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి. వెనెజువెలా విపక్ష నాయకురాలు, 2025 నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మారియా కొరినా మచాడో చేసిన సంచలన ప్రకటన ప్రపంచవ్యాప్తంగా ఆసక్తిని రేకెత్తించింది. తనకు లభించిన ప్రతిష్టాత్మక నోబెల్ శాంతి బహుమతిని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో పంచుకోవాలని లేదా ఆయనకు ఇవ్వాలని తాను కోరుకుంటున్నట్లు ఆమె వెల్లడించారు. అయితే ఈ ప్రతిపాదన నోబెల్ కమిటీ నిబంధనలకు విరుద్ధమని స్పష్టం చేస్తూ నార్వేజియన్ నోబెల్ కమిటీ వెంటనే స్పందించింది. బహుమతిని బదిలీ చేయడం లేదా పంచుకోవడం సాధ్యం కాదని తేల్చి చెప్పింది. వెనెజువెలాలో ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోసం, నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా మారియా మచాడో సాగించిన దీర్ఘకాలిక పోరాటానికి గుర్తింపుగా ఆమెను 2025 నోబెల్ శాంతి బహుమతికి ఎంపిక చేశారు. నికోలస్ మదురో పాలనకు వ్యతిరేకంగా ఆమె నేతృత్వంలో జరిగిన నిరసనలు, అంతర్జాతీయ వేదికలపై ప్రజాస్వామ్య విలువల కోసం చేసిన పోరాటం నోబెల్ కమిటీ దృష్టిని ఆకర్షించింది. వెనెజువెలా ప్రజల స్వేచ్ఛ కోసం అహింసాత్మకంగా సాగించిన ఉద్యమానికి గాను ఈ గౌరవం కల్పించినట్లు కమిటీ తన ప్రకటనలో పేర్కొంది. ఈ అవార్డు వెనెజువెలా ప్రజలకు ఆశా కిరణంగా మారింది. ఇదే సమయంలో వెనెజువెలా రాజకీయాల్లో సంచలన పరిణామం చోటు చేసుకుంది. అమెరికా సైన్యం ఇటీవల నిర్వహించిన ప్రత్యేక ఆపరేషన్‌లో వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను అరెస్టు చేసి, నార్కో--టెర్రరిజం కేసుల విచారణ నిమిత్తం అమెరికాకు తరలించింది. ఈ ఘటన ప్రపంచ రాజకీయాల్లో పెద్ద దుమారం రేపింది. దశాబ్దాలుగా అధికారంలో ఉన్న మదురో అరెస్టు వెనెజువెలాలో రాజకీయ సమీకరణాలను పూర్తిగా మార్చేసింది. ఈ పరిణామం వెనుక అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న కఠిన నిర్ణయాలే ప్రధాన కారణమని మచాడో వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మారియా మచాడో తన నిర్ణయానికి కారణాలు వివరించారు. "వెనెజువెలాలో ప్రజాస్వామ్యం తిరిగి రావడానికి ట్రంప్ మద్దతు కీలకంగా నిలిచింది. మదురో అరెస్టు లేకపోతే ఈ మార్పు సాధ్యమయ్యేది కాదు. ఈ నోబెల్ బహుమతి నాది మాత్రమే కాదు, ఇది వెనెజువెలా ప్రజలది. అందుకే దీనిని ట్రంప్‌తో పంచుకోవాలని మేము కోరుకుంటున్నాం" అని ఆమె పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు వెలువడిన వెంటనే ప్రపంచ మీడియా దృష్టి ఈ అంశంపై కేంద్రీకృతమైంది. మచాడో ఆఫర్‌పై డొనాల్డ్ ట్రంప్ కూడా స్పందించారు. ఈ ప్రతిపాదనను తాను 'గొప్ప గౌరవంగా' భావిస్తున్నానని ఆయన వ్యాఖ్యానించారు.

## నాపై ఇలాంటి అబండాలు వేయడం కరెక్ట్ కాదు



మహిళా కలెక్టర్‌తో ఓ మంత్రికి ఉన్న సంబంధం ఉందంటూ మీడియాలో వచ్చిన వార్తలను తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ తరహా కథనాలు పూర్తిగా అవాస్తవమని, నిరాధారమని ఆయన స్పష్టం చేశారు. కలెక్టర్ల బదిలీలు మంత్రులు చూసుకునే వ్యవహారం కాదని, ఐఏఎస్ అధికారుల బదిలీలపై పూర్తి అధికారం ముఖ్యమంత్రిదేనని తెలిపారు. కలెక్టర్ ఉద్యోగం అనేది ఎంతో కష్టపడి సాధించాల్సిన గౌరవనీయమైన పదవని, అలాంటి అధికారులపై అబండాలు వేయడం ఏమాత్రం సరైన పద్ధతి కాదని మండిపడ్డారు. తప్పుడు వార్తల ద్వారా మహిళా అధికారులను మానసికంగా ఇబ్బంది పెట్టడం బాధాకరమని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని మీడియా యాజమాన్యాలకు విజ్ఞప్తి చేస్తూ, వాస్తవాలు నిర్ధారించుకోకుండా వార్తలు ప్రచారం చేయడం సరికాదని అన్నారు. గతంలో ముఖ్యమంత్రి కార్యాలయం, ఇంచార్జ్ మంత్రులపై కూడా ఇలాంటి అసత్య ప్రచారాలు జరిగాయని, ఇప్పుడు నల్లగొండ మంత్రిగా తనపై తప్పుడు కథనాలు రావడం దురదృష్టకరమని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం కోసం తన మంత్రి పదవిని త్యాగం చేశానని, ఉద్యమ కాలంలో తన కుమారుడిని కూడా కోల్పోయానని మంత్రి భావోద్వేగంగా గుర్తు చేశారు. తన కుమారుడు ప్రతీక్ పేరుతో ప్రజలకు సేవ చేస్తున్నానని, పేదల కోసం నిరంతరం పనిచేస్తున్నానని తెలిపారు. ఐదు సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా ప్రజల విశ్వాసంతో గెలిచానని, ఎంపీగా ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టకుండా రికార్డు స్థాయిలో విజయం సాధించానని చెప్పారు. తనను మానసికంగా ఇబ్బంది పెట్టేలా తప్పుడు ప్రచారాలు చేయడం సబబు కాదని కోమటిరెడ్డి స్పష్టం చేశారు. తప్పుడు వార్తలు వేసి ఏమి సాధిస్తారని ప్రశ్నిస్తూ, తనకు దైవభక్తి ఎక్కువని, దేవుణ్ణి నమ్మే వ్యక్తినని తెలిపారు. చివరకు నిజమే గెలుస్తుందని, దేవుడే అన్నింటినీ చూసుకుంటాడని తనకు పూర్తి విశ్వాసం ఉందని అన్నారు. ఈ అంశంపై ఇప్పటికే డీజీపీతో చర్చించామని, సమగ్ర దర్యాప్తు జరిపించాలని కోరినట్లు మంత్రి వెల్లడించారు. డీజీపీ, ఇంటెలిజెన్స్ అధికారులకు తప్పుడు వార్తలపై నివేదిక ఇవ్వాలని సూచించామని, దర్యాప్తు నివేదిక వచ్చిన తర్వాత అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆధారాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, లేకపోతే ఇలాంటి అసత్య వార్తలను ఇకనైనా ప్రచారం చేయడం మానేయాలని మీడియాకు హెచ్చరిక చేశారు.

# తూమార్ చెరువును అన్యాక్రాంతం కాకుండా పరిరక్షిస్తాం

## బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్

కుత్బుల్లాపూర్, నవతరం: జిహెచ్ఎంసి కొంపల్లి మున్సిపాలిటీ దూలపల్లి లోని తూమార్ చెరువు ను బిఆర్ఎస్ ఎల్పీ విప్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ పరిశీలించారు. అలుగు పూడ్చివేత, చెరువు అన్యాక్రాంతంపై స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ తూమార్ చెరువును ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇరిగేషన్, మున్సిపల్ అధికారులతో ఫోన్లో మాట్లాడుతూ.... కొందరు వ్యక్తులు చెరువు తూమును పూడ్చి ప్రజలను ఇబ్బందికి గురి చేయడంతోపాటు చెరువులో మట్టిని పోసి చెరువు కబ్జాకు యత్నిస్తున్నారని, ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వారు ఎంతటి వారైనా కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. చెరువు అన్ని ప్రాంతం కాకుండా పటిష్ట చర్యలు చేపట్టి పరిరక్షంచేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మాజీ వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, నాయకులు సత్యనారాయణ, దుర్గా అశోక్, చింతల దేవేందర్ యాదవ్, డప్పు కిరణ్, పోశెట్టి అశోక్, గరిశే సతీష్, చింతల నరసింహ, రఘు, తదితరులు పాల్గొన్నారు.







## కోడిపందాలు,పేకాట వంటి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే చట్ట పరంగా కఠిన చర్యలు

### జిల్లాలోని సరిహద్దు పోలీస్ స్టేషన్ల పరిధిలో పటిష్టమైన నిఘా ఏర్పాటు

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



నవతరం ఖమ్మం భద్రాద్రి జిల్లా : పేకాట,కోడిపందాలు నిర్వహించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శనివారం తన కార్యాలయం నుండి ఒక ప్రకటనను విడుదల చేశారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.నిరంతర వాహన తనిఖీలు,సరిహద్దు ప్రాంతాల్లో గుర్తించబడిన కొన్ని ప్రదేశాలలో గస్తీని ముమ్మరం చేయడం జరిగిందని తెలిపారు.ఆంధ్రప్రదేశ్,ఛత్తీస్గఢ్ రాష్ట్రాల సరిహద్దుగా గల జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో పనిచేసే అధికారులకు కచ్చితమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందని అన్నారు.పట్టుబడిన నిందితులపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే అధికారులందరికి ఆదేశాలివ్వడం జరిగిందన్నారు.అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారి గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు.సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేశారు.

# నా అన్వేషణకు బిగుస్తున్న ఉచ్చు

### రంగంలోకి మహిళా కమిషన్..!

### మహిళా కమిషన్కు ఫిర్యాదుల వెల్లువ

### అసభ్య కంటెంట్ పై తీవ్ర అభ్యంతరాలు

### విదేశాల్లో ఉన్న యూట్యూబర్ పై చర్యలు

### జాతీయ మహిళా కమిషన్ కు కేసు బదిలీ



స్పెషల్ కరస్పాండంట్, నవతరం: ప్రముఖ యూట్యూబ్ ఇన్ఫ్లుయెన్సర్ "నా అన్వేషణ" చుట్టూ చట్టపరమైన ఉచ్చు బిగుస్తోంది. సదరు ఛానల్లో ప్రసారమవుతున్న కంటెంట్పై తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్కు భారీస్థాయిలో ఫిర్యాదులు అందడంతో ఈ వ్యవహారం ఇప్పుడు జాతీయ స్థాయికి చేరింది. ప్రధానంగా మహిళలను వస్తువుల్లా చిత్రీకరించడం, వారి పట్ల అసభ్యకరమైన, అవమానకరమైన వ్యాఖ్యలు చేయడంపై మహిళా సంఘాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. కేవలం మహిళల గౌరవానికి భంగం కలిగించడమే కాకుండా, కొన్ని వీడియోలలో బాలల హక్కులను ఉల్లంఘించేలా, చట్టవిరుద్ధమైన అంశాలు ఉన్నట్లు కమిషన్ ప్రాథమికంగా గుర్తించింది. దీనికి తోడు హిందూ దేవతలపై అత్యంత అభ్యంతరకరమైన, భావోద్వేగాలను దెబ్బతీసేలా అసభ్య వ్యాఖ్యలు చేసినట్లు కూడా ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఇటువంటి ప్రవర్తన సామాజిక నైతికతను, సమాజంలోని సమతుల్యతను దెబ్బతీస్తుందని కమిషన్ తీవ్రంగా పరిగణించింది. ప్రస్తుతం సదరు యూట్యూబర్ భారతదేశం వెలుపల నివసిస్తున్నట్లు గుర్తించిన నేపథ్యంలో, తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ ఈ కేసును ఉన్నత స్థాయి దర్యాప్తు కోసం జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సీడబ్ల్యూ)కు బదిలీ చేసింది. నిందితుడు విదేశాల్లో ఉన్నందున, అతడిని విచారణకు హాజరు పరిచే అధికారం, అంతర్జాతీయ స్థాయిలో చర్యలు తీసుకునే వీలు జాతీయ కమిషన్కు ఉంటుందని ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇందుకు సంబంధించి పూర్తి వీడియో ఆధారాలు, సోషల్ మీడియా ఖాతాల వివరాలను ఇప్పటికే సేకరించి కేంద్ర అధికారులకు అందజేశారు. మహిళల గౌరవాన్ని కాపాడటం, సామాజిక విలువల పరిరక్షణే లక్ష్యంగా, ఈ వ్యవహారంలో అత్యంత కఠినమైన చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మహిళా కమిషన్ సెక్రెటరీ జాతీయ కమిషన్ను కోరారు. ఈ పరిణామంతో నా అన్వేషణ ఛానల్ భవితవ్యం ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది.


దిహోమ్ ఫర్ ఆర్ఫన్ స్టూడెంట్స్

Plot No. 174 to 176, phase -1 B.N. Reddy Nagar,, OPP. ICOMM, Cherlapally, Hyderabad - 500 051. 9391221697

చదువుకునే పేద విద్యార్థులకు సువర్ణ అవకాశం

బి. యన్. రెడ్డి నగర్ ఫేజ్ - 1 ఐకాం ఎదురుగా చర్లపల్లిలో 1996 సం॥లో "ద హోంఫర్ అర్ఫన్ స్టూడెంట్స్" అనే విద్యార్థుల వసతి గృహము స్థాపించబడినది. ఈ సంస్థ నగరంలోని దాతల సహకారంతో నడుపబడుచున్నది. ఈ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశం ఏమంటే బాగా చదువగలిగి ఉండి. ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువు మానేసేవారిని కూలీలుగా కార్మికులుగా మారకుండా సమాజానికి పనికివచ్చే మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని. గ్రామీణ పేద విద్యార్థులకు హైదరాబాద్ నగరంలో ఉండి చదువగలిగే ఆర్థిక స్తోమత లేనివారికి వసతి, భోజనం, పుస్తకాలు, నోట్‌పుస్తకాలు. బస్‌పాస్ మరియు పరీక్షఫీజులు కూడా చెల్లించి వారి భావి జీవితము అత్యున్న తంగా ఉండేలా తీర్చిదిద్దాలని మా ఆశయం.

ఇందులో అడ్మిషన్ పొందగలిగే విద్యార్థులకు కులము. మతము పట్టింపులు ఏమీ ఉండవు. ఇందులో చదువుకోదలచిన విద్యార్థులకు నగరంలో ఏదైనా కళాశాలలో అడ్మిషన్ పొంది ఉండవలెను మంచి మార్కులు వచ్చిన అనాథ విద్యార్థులకు తల్లి లేదా తండ్రి లేనివారికి గ్రామీణ పేద విద్యార్థులకు మేనేజ్‌మెట్ తరవున కళాశాల యాజమాన్యంతో సంప్రదించి వీలైతే ఏదైనా మంచి కళాశాలలో ఫ్రీ అడ్మిషన్ ఇప్పించుటకు మా వంతు కృషి చేయగలము.

ఈ సంస్థ స్థాపించిన మొదటి సంవత్సరం నుండి ఇప్పటి వరకు ఇందులో చదివిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తూ అందరి మన్ననల్ని పొందుచున్నారు సుమారు 400 మంది గత 29 సం॥లలో ఈ హోమ్‌లో చదివి మంచి ఉద్యోగాలు సంపాదించి జీవితంలో స్థిరపడినారు

ఇందులో అడ్మిషన్ కోరకై విద్యార్థులు 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి (ఇంటర్ 1. 2. ఏదైనా డిగ్రీ ఫస్ట్ ఇయర్‌వారు) దరఖాస్తుకు అర్హులు గ్రామీణ అనాథ విద్యార్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది తల్లి లేదా తండ్రి లేని నిరుపేద విద్యార్థులు. పేద విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చును. విద్యార్థులు తమ మార్కులకు సంబంధించిన మెమో. అదే విధంగా బోనోఫైడ్ సర్టిఫికేట్స్ (ప్రస్తుతం చదువుతున్న కళాశాలకు సంబంధించినది). తల్లిదండ్రులు లేనిచో మరణ ధృవీకరణ పత్రము ఆదాయం సర్టిఫికేట్ (ఎం.ఆర్.ఓ. గారిచే ధృవీకరించబడినది అయి ఉండాలి). అన్ని సర్టిఫికేట్స్ యొక్కజిరాక్స్ కాపీలను మరియు రెండు పాస్‌పోర్టుసైజు పోటోలను పోంత చిరునామా కలిగిన స్టాంపులు అంటించి కవరును పోస్టు ద్వారాగాని. ఇమెయిల్ ద్వారాగాని. వాట్సప్ (9391221697) ద్వారాగాని. స్వయంగా గాని పైన ఉన్న చిరునామాకు వెంటనే పంపించగలరు. పూర్తి వివరాలకుపైన నెంబర్లకు సంప్రదించగలరు.

అడ్మిషన్లు ప్రారంభమైనవి

అడ్రస్ కొరకు SCAN చేయండి

మనవి : కళాశాల ప్రిన్సిపాల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు. ఉపాధ్యాయులు మరియు విద్యాశాఖ అధికారులు చదువుకునే పదవతరగతిలో ఉత్తీర్ణులైన పేద విద్యార్థులను ప్రోత్సహించి మా హోం కు పంపించగలరు.

గమనిక: ఈ వసతి కేవలం బాలురుకు మాత్రమే

Bittu Digitals Aler - 8919441120



ది హోమ్ ఫర్ ఆర్ఫన్ స్టూడెంట్స్

Plot No. 174 to 176, Phase -1 B.N. Reddy Nagar,, OPP. ICOMM, Cherlapally, Hyderabad - 500 051.

THE HOME FOR ORPHAN STUDENTS

Plot No. 174 to 176, Phase -1 B.N. Reddy Nagar,, OPP. ICOMM, Cherlapally, Hyderabad - 500 051.



పదవ తరగతి పై బడిన చదువుతున్న ఇంటర్మీడియట్/ఐ.టి.ఐ/ పాలిటిక్నిక్/ డిగ్రీ/ ఇంజనీరింగ్/ పారా మెడికల్ కోర్సులు/ పి.జి కోర్సులు.

A golden Opportunity for Orphaned and underprivileged students studying Intermediate, ITI, Polytechnic, Degree, Engineering, Paramedical, or PG Courses after completing 10th class.

హైదరాబాద్‌లోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో చదువుతున్న అనాథ/ పేద విద్యార్థులకు సువర్ణ అవకాశం.

Students Studying in Government or Private Colleges in Hyderabad are Eligible.

మానవత్వం సహృదయం గల దాతల హార్థిక, ఆర్థిక సహాయ సహకారాలతో నిర్వహించబడుచున్న సంస్థ. గత 30 సం॥లలో సుమారు 400 మంది విద్యార్థులు ఈ హోమ్‌లో చదివి మంచి ఉద్యోగాలు సంపాదించి జీవితంలో స్థిరపడినారు.

With the support of kind-hearted and humanitarian donors, an organization is being run since last 30years about 400plus students studied and well setteled down happily in life.

బాలురకు మాత్రమే

ఉచిత వసతి, భోజనం, బస్‌పాస్, సౌకర్యాలతో

SCAN HERE For ADDRESS

ONLY FOR BOYS

Free Accommodation
Free Meals
Free Bus Pass
Other Essential Facilities.

అడ్మిషన్ల కొరకు పైన పేర్కొన్న అడ్రస్ లో సంప్రదించగలరు.

For Addmissions Please Contact the Address Mentioned Above

Cell: 9391221697

# సంక్రాంతి పండగకు ఊరు వెళ్ళేదెలా?

### పలు బస్టాండ్ లో ప్రయాణికుల అవస్థలు!



హైదరాబాద్, జనవరి 10, నవతరం: సంక్రాంతి పండుగ హడావు డి మొదలైంది ప్రధానంగా నగరాల నుంచి పల్లెలకు వెళ్లే జనం శుక్రవారం సాయంత్రం నుంచే క్యూ కట్టారు. దీంతో హైదరాబాద్ నగరం బిజీబిజీగా కనిపిస్తుంది శుక్రవారం రాత్రి నుంచి సొంతూరుకు పయనమవుతున్నారు. నగరవాసులు ప్రధానంగా ఏపీ, తెలంగాణలోని గ్రామాలకు వెళ్లే ప్రయాణికు లతో అటు రైల్వే స్టేషన్ల, ఇటు బస్టాండ్లు రద్దీగా మారాయి. సంక్రాంతి పండగ పూట సొంత ఊర్లకు వెళ్లే ప్రయాణికులు బస్సుల కోసం పడిగాపులతో పాటు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది, సంక్రాంతి పండుగ సంద ర్భంగా ప్రత్యేక బస్సులు నడపాల్సిన ఆర్టీసీ అధికారులు బస్సులు సమయానికి నడపక పోవడంతో శనివారం తెలంగాణ జిల్లాల్లోని కొన్ని బస్టాండ్లు ప్రయాణికులతో రద్దీగా మారాయి. వచ్చిపోయే బస్సుల కోసం ప్రయాణికులు పరుగులు తీయడం, సీట్ల కోసం కుస్తీలు పడడం వంటి దృశ్యాలు కనిపించాయి. కాలేజీలకు, హాస్టళ్లకు, స్కూళ్లకు శనివారం నుంచి సెలవులు ప్రకటించడంతో ప్రయాణికుల రద్దీ పెరిగింది. మహాలక్ష్మ పథకం ప్రవేశ పెట్టిన నాటి నుంచి ఆయా రూట్లలో బస్సుల సంఖ్య తగ్గించడం వల్ల ప్రయాణీ కులు తిప్పలు పడాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. ప్రతి సంవత్సరం సంక్రాంతి పండగ సందర్భంగా హైదరాబాద్, కరీంనగర్, వరంగల్, ములుగు, మహబూబాద్, నిజామాబా ద్, అదిలాబాద్, వంటి రూట్లలో ప్రత్యేక బస్సులను నడిపేవారు. కానీ ఇప్పుడు అవి కానరావడం లేదు. మరోవైపు ఆర్డినరీ బస్సుల కు ఎక్స్‌ప్రెస్ బోర్డులు వేసి ప్రయాణికుల వద్ద నుంచి అత్యధిక చార్జీలను వసూలు చేస్తున్నారు. పల్లె వెలుగుతోపాటు ఆర్డినరీ బస్సులకు భూపాలపల్లి, కరీంనగర్, మంచిర్యాల వంటి రూట్లలో ఆర్డినరీ బస్సులకు ఎక్స్‌ప్రెస్ బోర్డు లు ఏర్పాటు చేయడం, ఆ బస్సులు కూడా సమయా నికి గమ్య స్థానాలకు చేరడం లేదు. దీంతో ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంక్రాంతి పండుగకు సొంత ఊర్లకు వెళ్లే ప్రయాణికులకు సరిపడా రైళ్లు, ప్రత్యేక బస్సులు లేక ప్రైవేటు ట్రావెల్స్ వాహనాలను ఆశ్రయించవలసివస్తుంది, సొంతూళ్ళకు ఎలా వెళ్లాలో తెలియక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

# క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలి

### క్రీడా పోటీలు అభినందనీయం

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోటీలు









గుమ్మడిదల మున్సిపాలిటీ నవతరం :- యువత క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం, ఆరోగ్యవంతమైన జీవనం, మనోధైర్యం, స్నేహభావం పెరుగుతాయని పేర్కొన్నారు. గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల క్రీడా ఆవరణలో సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కబడి, వాలీబాల్ క్రీడా పోటీలను ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ నేటితరం యువత క్రీడలపై ఆసక్తి పెంచుకుని మంచి లక్ష్యలతో ముందుకు సాగాలని సూచించారు. క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి, శారీరక దృఢత్వానికి, సమాజంలో సానుకూల దృక్పథం పెంపొందించేందుకు దోహదం చేస్తాయని అభిప్రాయపడ్డారు. సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని ప్రశంసించారు. భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ ఎయిర్ ఫోర్స్ అధికారికి రిషిపాల్, సిఐ రమణారెడ్డి, ఎస్సై లక్ష్మకాంత్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, సద్ది విజయభాస్కర్ రెడ్డి , వెంకటేష్ గౌడ్, రాజేష్,హుస్సేన్, నరసింహారెడ్డి,కొమ్ము శ్రీను, శ్రీనివాస్ రెడ్డి, వేణు, రాజశేఖర్, మురళి, దేవేందర్ రెడ్డి పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, లక్ష్మరెడ్డి, మొగులయ్య, సదానంద రెడ్డి, సత్యనారాయణ, మోహన్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి, వాసుదేవరెడ్డి, నరహరి, ఆంజనేయులు, గోపాల్ రుక్మారెడ్డి అశోక్, మురళి , రాజు, ఏ

# పీఎస్ఎల్వీ సీ--62 రాకెట్ ప్రయోగానికి కౌంట్‌డౌన్

### నేటి మధ్యాహ్నం 12.17 గంటలకు ప్రక్రియ ప్రారంభం

### సోమవారం ఉదయం 10.17 గంటలకు ప్రయోగం



సూళ్లూరుపేట: సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ షార్‌లోని మొదటి ప్రయోగవేదిక నుంచి పీఎస్ఎల్వీ సీ--62 రాకెట్ ప్రయోగంతో 2026లో భారత్ శుభారుంభం చేస్తుంది. నాలుగు దశల రాకెట్ అనుసంధాన ప్రుక్రియ పూర్తి చేసి ఎంఎస్టీ నుంచి ప్రయోగవేదికకు అనుసంధానం చేశారు. దీనికి సంబంధించి శనివారం ఎంఆర్ఆర్ సమావేశం నిర్వుహించి ప్రుయోుగ పనులను లాంచ్ ఆథరైజేషన్ బోుర్డుకు అప్పుగించాురు. అనంతరం లాంచ్ఆ్యథరైజేషన్ సమావేశం నిర్వహించి ప్రుయోగసమయాన్ని, కౌంట్‌డౌన్ సమయాున్ని అధికారుకంగా ప్రకటించారు. ఆదివారం మ్యుధ్యాుహ్నం 12.17 గంటలకు కౌంట్‌డౌన్ నిర్వహించేుందుకు సన్నాహాలు చేశారు. సోమవారం ఉదుయం 10.17 గంటలకు ప్రయోగం చేయనున్నట్టు ల్యాుబ్ చైర్మన్ ఈఎస్ పద్మకుమార్ ప్రకటించారు. పీఎస్ుఎల్ుఏ రాకెట్ సిరీస్‌లో ఈ ప్రయోగం 65వది కాుముడం విశేషం. పీఎస్ఎల్వీ--డీఎల్ అంటే రెండు స్ట్రాపాన్ బుూస్టర్లు రాకెట్ వెర్షన్‌లో ఇది ఐదో ప్రయోగం.

**పీఎస్ఎల్వీ సీ--62 రాకెట్ వివరాలు**

పీఎస్ఎల్వీ సీ--62 రాకెట్ 44.4 మీటర్ల పొడవు కలిగి ప్రయోగ సమయంలో 260.1 టన్నుల బరువు ఉంటుంది. ప్రయోగంలో నాలుగుదశలను 18.9 నిమిషాల్లో పూర్తి చేయనున్నారు. రాకెట్ మొదటి దశలో రెండు స్ట్రాపాన్ బూస్టర్లలో నింపిన 24.4 టన్నుల ఘన ఇంధనం, కోర్ అలోన్ దశలో నింపిన 139 టన్నుల ఘన ఇంధనంతో 112.06 సెకెండ్లకు పూర్తి చేయనున్నారు. రాకెట్ దూసుకెళు తున్న తరుణంలోనే 107.86 సెకెండ్లకు శాటిలైట్‌కు రక్షణ కవచంగా ఉన్న హీట్‌షీల్డ్ విడిపోతాయి. అంటే మొదటి దశ ప్రయాణ సమయంలోనే విడిపోతాయన్నమాట. అనంతరం 41.8 టన్నుల ద్రవ ఇంధనంతో 263.36 సెకెండ్ల రెండోదశ, 7.66 టన్నుల ఘన ఇంధనంతో 494.72 సెకెండ్లకు మూడో దశ, 2.5 టన్నుల ద్రవ ఇంధనంతో 984.62 సెకెండ్లకు నాలుగోదశను కటాఫ్ చేస్తారు. ఆ తర్వాత నాలుగోదశలో ద్రవ ఇంధన మోటార్‌తోనే 1074.62 సెకెండ్లకు (18.9 నిమిషాల్లో) ఉపగ్రహాన్ని నిర్ణీత కక్ష్యలోకి ప్రవేశపెట్టి ప్రయోగాన్ని పూర్తి చేయనున్నారు. ఈ ప్రయోగంలో 1485 కిలోల బరువు కలిగిన ఈవోఎస్--ఎన్1 ఉపగ్రహాన్ని భూమికి 600 కిలో మీటర్ల ఎత్తులోని సన్ సింక్రనస్ ఆర్బిట్‌లో ప్రవేశపెట్టనున్నారు. మరో 10 సెకెండ్ల తర్వాత 14 స్వదేశీ, విదేశీ ఉపగ్రహాలను కూడా 600 కిలోమీటర్ల ఎత్తులోనే ప్రవేశపెడతారు. అనంతరం పీఎస్--4 దశను రీస్టార్ట్ చేసి స్పెయిన్‌దేశానికి చెందిన కిడ్ అనే పేలోడ్‌ను ప్రవేశపెట్టి ఈ రెండో దశలో పసిఫిక్ మహాసముద్రంలోకి పడేలా డిజైన్ చేశారు.

# అంబర్ పేట్ ఎస్సై భాను ప్రకాష్ రెడ్డి అరెస్ట్?



హైదరాబాద్, జనవరి 10, నవతరం: సర్వీస్ రివాల్వర్ ను తాకట్టు పెట్టిన అంబర్ పేట్ ఎస్సై భాను ప్రకాష్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. శనివారం ఉదయం అరెస్టు చేసి చంచల్ గూడ జైలుకు రిమాండ్ కు తరలించారు. ప్రస్తుతం ఆయన చంచల్‌గూడ జైలు లో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. బెట్టింగ్ అప్పులు తీర్చేందుకు రికవరీకి సంబంధించిన సొత్తును కాజేసి తాకట్టు పెట్టిన వ్యవహారంలో భాను ప్రకాష్ రెడ్డి,పాత్ర వెలుగు లోకి రావడంతో అరెస్ట్ చేశారు. అంతేకాకుండా తన సర్వీస్ రివాల్వర్‌ను ఎక్కడో పోగొట్టుకున్నట్లు భాను ప్రకాష్ వెల్లడించారు. ట్రైన్‌లో ప్రయాణిస్తున్న సమయం లో రివాల్వర్ పోయిందని అధికారులకు స్టేట్‌మెంట్ ఇచ్చిన ఆయన, ఎంత వెతికినా ఆయుధం దొరక లేదని కన్ఫెస్ చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. సర్వీస్ రివాల్వర్ లాంటి కీలక ఆయుధం గల్లంతు కావడం భద్రతాపరంగా తీవ్ర అంశం గా మారడంతో విచారణ మరింత లోతుగా కొనసాగుతోంది. భాను ప్రకాష్ రెడ్డి ఆంధ్రప్రదేశ్‌లో గ్రూప్--2 ఉద్యోగం కూడా పొందినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో అక్కడికి రిలీవ్ చేయాలని ఇప్పటికే రిక్వెస్ట్ పెట్టుకున్న ట్లు సమాచారం అందింది. అయితే ఈ కేసులో అరెస్టు కావడంతో ఆ ప్రక్రియపై కూడా అనిశ్చితి నెలకొంది. భాను ప్రకాష్ రెడ్డిపై నమో దైన ఆరోపణలపై పూర్తి స్థాయి దర్యాప్తు కొనసా గుతుందని, అవసరమైతే మరిన్ని కేసులు నమోదు చేసే అవకాశం ఉందని పోలీసులు స్పష్టం చేశారు.



**మెదక్ జిల్లా పాపన్నపేట మండలం కోత్తపల్లి గ్రామ శివారులో అక్రమంగా బొమ్మ బొడుసు జూదం ఆడుతున్న 6 మందిని అరెస్ట్ చేసి రూ.31,433 నగదు, 5 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. ఈ సందర్బంగా మెదక్ జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు తప్పవని అన్నారు. - నవతరం, మెదక్ జిల్లా**



# తెలంగాణను వణికిస్తున్న చలి..

### దారుణంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు

**తెలంగాణ వ్యాప్తంగా భారీగా పడిపోయిన ఉష్ణోగ్రతలు**

**ఆదిలాబాద్ జిల్లా భీంపూర్‌లో 7 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రత నమోదు**

**12 జిల్లాల్లో 10 డిగ్రీల కంటే తక్కువకు పడిపోయిన ఉష్ణోగ్రతలు**

**రాష్ట్రానికి మరో మూడు రోజుల పాటు చలి హెచ్చరిక జారీ**

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు భారీగా పడిపోవడంతో చలి తీవ్రత పెరిగింది. పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు చేరడంతో ప్రజలు గజగజ వణికిపోతున్నారు. రానున్న మూడు రోజుల పాటు కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమో దవుతాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. శుక్రవారం రాత్రి నుంచి శనివారం ఉదయం వరకు నమోదైన వివరాల ప్రకారం ఆదిలాబాద్ జిల్లా భీంపూర్‌లో అత్య ల్పంగా 7 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత రికార్డయింది. సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో 7.9 డిగ్రీలుగా నమోదైంది. రాష్ట్రంలోని 12 జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల కంటే తక్కు వగా ఉండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. తూర్పు, ఆగ్నేయ దిశల నుంచి తక్కువ ఎత్తులో వీస్తున్న గాలుల ప్రభావంతోనే రాష్ట్రంలో చలి తీవ్రత పెరిగిందని వా తావరణ శాఖ అధికారులు తెలిపారు. దీని కారణంగా రాబోయే రోజుల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 11 నుంచి 15 డిగ్రీల మధ్య కొనసాగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రజ లు, ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.







# రేషనలైజేషన్ పేరుతో పాఠశాలల మూసివేతకు కుట్ర

నవతరం చీఫ్ బ్యూరో : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషనలైజేషన్ పేరుతో ప్రభుత్వ పాఠశాలల మూసివేతకు కుట్ర పన్నుతున్నదని తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి ప్రొఫెసర్ కె.లక్ష్మనారాయణ అభిప్రాయ పడ్డారు. శనివారం స్థానిక సిద్ధార్థ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ అధ్యక్షతన జరిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యా పరిరక్షణ కమిటీ కౌన్సిల్ సమావేశమునకు ముఖ్యఅతిథిగా హాజరైన లక్ష్మ నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగానికి నిధుల కేటాయింపులో కోత పెడుతూ,ఉపాధ్యాయుల ఖాళీ పోస్టులను నింప కుండా, పాఠశాలల భౌతిక పరిస్థితులు మెరుగుపరచకుండా, ప్రభుత్వ విద్యను ప్రభుత్వం ప్రజలకు దూరం చేస్తున్నదని అన్నారు.కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానంలో భాగంగా వికసిత్ భారత్ శిక్ష అధస్టాన్ 2025 బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టిందని,సిలబస్లో మతాన్ని చొప్పించి విద్యను కాషాయీకరణ చేయుటకు పూనుకున్నదని,దీన్ని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. దేశంలో విద్యను ప్రైవేటు శక్తులకు అప్పగిస్తూ, బడుగు బలహీనవర్గాలకు విద్యను అందకుండా చేస్తున్న ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని, అందరికీ సమానమైన నాణ్యమైన విద్యను సాధించు కోవాలని కోరినారు. ఈ సమావేశంలో తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ వై.అశోక్ కుమార్,రాష్ట్ర కార్యదర్శి ఎం.సోమయ్య,రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రవిచంద్ర,కార్యవర్గ సభ్యులు వి.మనోహర్ రాజు,టిపిటిఎఫ్ జిల్లా




ప్రధాన కార్యదర్శి జోగ రాంబాబు,పివైఎల్ జిల్లా అధ్యక్షులు పి. మంగయ్య, పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శిలు ఎం.శివ ప్రశాంత్, డి.ప్రణయ్ కుమార్,టీపీఎఫ్ జిల్లా కార్యదర్శి వై.ప్రశాంత్ తదితరులు ప్రసంగించారు.అనంతరం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా గౌరవాధ్యక్షులుగా ఎం. రామాచారి, అధ్యక్షులుగా జి.హరిలాల్, అసోసియేట్ అధ్యక్షులుగా డి.శ్రీనివాస్,ఉపాధ్యక్షులుగా పహీం బాయ్, పి. మంగయ్య, పి.రవి,ఎం.అంతోని, పి.సత్యనారాయణ, ఎండి. మౌలా నా, సిహెచ్.వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా వి.వినోదిని, అసోసియేట్ ప్రధాన కార్యదర్శిగా బి.బ్రహ్మచారి, కార్యదర్శులుగా ఎం.శివ ప్రశాంత్, డి.ప్రణయ్ కుమార్, సిహెచ్.రమేష్, కె.వెంకటేశ్వర్లు, పి.నాగభూషణం ఎన్నికయ్యారు.

# గొడవలు వద్దనుకుంటే జల వివాదాలకు చిటికెలో పరిష్కారం

నవతరం బ్యూరో చీఫ్ : తెలుగు రాష్ట్రాల మధ్య దశాబ్దాలుగా నలుగుతున్న జల వివాదాలకు స్వస్తి పలికి, అభివృద్ధి పథంలో కలిసి నడవడానికి ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి గొంతు కలపడం తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో కీలక పరిణామం. ప్రాజెక్టుల అనుమతులు, నీటి తరలింపుపై ఇద్దరు నేతలు ఒకేసారి సానుకూలంగా స్పందించడం యాదృచ్ఛికమే అయినా, అది రెండు రాష్ట్రాల రైతులకు మేలు చేసే ఒక గొప్ప సంకేతం. రాజకీయ లబ్ధి కంటే ప్రజల ప్రయోజనాలే ముఖ్యమని ఇద్దరు ముఖ్యమంత్రులు ప్రకటించడం జల రాజకీయాలకు చెక్ పెట్టే దిశగా పడిన తొలి అడుగు. కానీ ఇది ప్రకటనలతో సరి పెడితే ప్రయోజనం ఉండదు.

**ప్రాజెక్టులపై వివాదాలతో అందరికీ నష్టం !**

ప్రస్తుత తరుణంలో ఒకరి ప్రాజెక్టులను మరొకరు అడ్డుకోవడం వల్ల ఎవరికీ ప్రయోజనం ఉండదు సగటు రైతు నష్టపోతాడు. తెలంగాణ ప్రభుత్వం నిర్మించాలనుకుంటున్న పాలమూరు-రంగారెడ్డి, కల్వకుర్తి వంటి ప్రాజెక్టులకు ఏపీ సహకారం, అలాగే ఏపీ చేపట్టే ప్రాజెక్టుల పట్ల తెలంగాణ సానుకూలత ఇప్పుడు అత్యవసరం. వివాదాలు వద్దు.. పరిష్కారాలే ముద్దు అన్న రేవంత్ రెడ్డి పిలుపునకు, సముద్రంలో వృధాగా పోయే నీటిని వాడుకోవడంలో తప్పులేదు అన్న చంద్రబాబు వ్యాఖ్యలు తోడైతే జల వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది.

**వాస్తవ దృష్టితో రాజకీయ నిర్ణయాలు తీసుకోవాలి!**

రెండు రాష్ట్రాల మధ్య సయోధ్య కుదరాలంటే జలాల పంపిణీలో ఒక స్పష్టమైన , ఆచరణాత్మకమైన ఒప్పందం జరగాలి. డ్యామ్‌లలో నిల్వ ఉన్న నీటిని కృష్ణా బోర్డు ( పర్యవేక్షణలో కేటాయింపుల ప్రకారం పంచుకుంటూనే, వరద జలాల వినియోగంపై వెసులుబాటు కల్పించుకోవాలి. నదులకు భారీగా వరద వస్తున్న సమయంలో, ఆ మిగులు జలాలను ఏ రాష్ట్రం ఎలాగైనా తరలించుకునేలా పరస్పర అంగీకారం కుదుర్చుకుంటే గొడవలకు తావుండదు. న్యాయస్థానాల చుట్టూ తిరుగుతూ ఫిర్యాదులు చేసుకోవడం వల్ల ప్రాజెక్టులకు కేంద్ర నిధులు ఆగిపోవడమే కాకుండా, రాష్ట్రాల ఆర్థిక భారం పెరుగుతోంది. ఈ జాప్యం వల్ల అటు సీమ రైతులు, ఇటు తెలంగాణ రైతులు ఆవేదన చెందుతున్నారు.

**సముద్రంలోకి నీరు పోకుండా వాడుకోవాలి!**

వృధాగా సముద్రంలోకి పోయే వేల టీఎంసీల నీటిని ఒడిసి పట్టుకోవడమే లక్ష్యంగా రెండు రాష్ట్రాలు ఒక అడుగు ముందుకు వేయాలి. జల వివాదాలను పరిష్కరించుకోవడానికి ఇంతకంటే మంచి సమయం రాదు.



ఇద్దరు నేతలు ఇదే స్ఫూర్తితో ముందుకెళ్తే, భవిష్యత్ తరాలకు జల సంక్షభం లేని తెలుగు రాష్ట్రాలను అందించవచ్చు. రాజకీయ పంతాలను పక్కన పెట్టి, విభజన సమస్యల పరిష్కారం కోసం ఇద్దరు నేతలు ఏకాభిప్రాయానికి వస్తే.. జల వివాదాలు ఆగిపోతాయి. విపక్షలు రాజకీయం చేస్తాయి. కానీ ప్రజలు అర్థం చేసుకుంటారు.రెండురాష్ట్రాల ముఖ్యమంత్రులు ఇలా జల వివాదాలను పరిష్కరించుకుంటే.. ఈ అంశమే రాజకీయ శ్వాసగా బతికే రాజకీయ పార్టీలు ఖచ్చితంగా వివాదం చేస్తాయి. రెండు రాష్ట్రాల్లోనూ విపక్ష పార్టీలు రాష్ట్రానికి అన్యాయం అని గగ్గోలు పెడతారు. తమ అనుకూల మీడియా, సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారాలు చేస్తారు. కానీ వారి కుట్రల్ని ప్రజలు గుర్తిస్తారు. మంచి చేసే వారికి ప్రజలు ఎప్పుడూ అండగా ఉంటారు.



# ముదిరాజ్ క్యాలెండర్ ఆవిష్కరణ

కొత్తగూడెం, జనవరి 10,నవతరం: తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రామవరం ముదిరాజ్ భవన్ నందు స్థానిక ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు చేతుల మీదుగా.2026 ముదిరాజ్ క్యాలెండర్ ఆవిష్కరణ జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో మన ముదిరాజ్ పెద్దలు పిట్టల ఆశలు, కోలా ఎల్లయ్య, పిట్టల నర్సింగ్ రావు, ఆముదాల వెంకట కృష్ణ రావు, మాద నాగేశ్వరావు, పిట్టల సాయిల్, గట్టు శ్రీనివాస్, శ్రీరాముల విశ్వనాథ్, గట్టు సమ్మయ్య, కాగితం పైడయ్యగారు బోయిన శ్రీనివాస్, సంఘం యూత్ పిల్లలు , ఈ యొక్క కార్యక్రమంలో ఎమ్మెల్యే సాంబశివరావుకు సన్మానం చేస్తూ మెమొటోన్ అందజేయడం జరిగినది.

### మున్సిపల్ ఎన్నికల సమీక్ష సమావేశంలో పాల్గొన్న

# మాజీ ఎమ్మెల్యే మెచ్చా



**నవతరం ఖమ్మం భద్రాద్రి జిల్లా : హైదరాబాద్ లో ఉమ్మడి ఖమ్మం జిల్లా ముఖ్య నేతలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు సిద్దిపేట శాసనసభ్యులు హరీష్ రావు రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సమీక్ష సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశములో ఉమ్మడి జిల్లా ముఖ్య నేతలు పాల్గొన్నారు.**

# సాహసమే ఊపిరిగా సాగిపో...

ఓ మిత్రమా..!
ఈ చిన్ని జీవితంలో చీకటి మబ్బుల మధ్య
వెలసే వెలుగు కిరణంలా
దుఃఖాల మబ్బుల్ని చీల్చుకుంటూ
ధైర్యమే ముందుకు నడిపించాలి.

కష్టాల కల్లోలంలో తేలుతూ...
అలల తాకిడిలో తడుస్తూ...
గుండె గర్భగుహలో గూడు కట్టుకున్న ఆశలు
ఆవిరికాక ముందుకు సాగినప్పుడే...
ఆనందతీరాలను చేరతాం.

జీవితంలో ప్రతి అడుగులోనూ
అవాంతరాల అగ్నిపర్వతాలే...
ప్రతి మలుపులోనూ
ఎదురు దెబ్బల తుపానులే....
ఐనా కసితో, కృషితో,
కట్టుదిట్టమైన గట్టి సంకల్పంతో
ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిననాడే
జీవితపరమార్థం అర్థం చేసుకున్ననాడే.

బుద్ధునిలా జ్ఞానోదయమౌతుంది...

ప్రతి ఓటమి వెనుక
ఒక గెలుపు దాగి ఉంటుందని
ప్రతి చీకటి రాత్రి వెనుక
ఒక ఉషోదయం ఎదురు చూస్తుందని...

శోకాల మరుగున దాగి సుఖమున్నదని
ఏదీ తనంతట తానై
నీదరికి రాదని శోధించి, సాధించాలి
అదే ధీరగుణమని మనిషి మహిమని...

అప్పుడే ప్రారంభం
ముళ్ల బాటను దాటి
పూల తోట చేరే పయనం
అప్పుడే ప్రారంభం
వేదనల్ని వెన్నెలగా
మార్చేటి సాహస యాత్ర.

ఓ మిత్రమా..!
నీ గుండెలో దాగిఉన్న అఖండ శక్తిని గుర్తించు...
సాహసమే ఊపిరిగా...
పరోపకారమే పరమార్థంగా...
సగర్వంగా జీవితాన్ని నడిపించు.

నీవు బలహీనుడివి కాదు...
నీవు అత్యంత శక్తిమంతుడివి...
నీ అడుగులు భూమిని కంపింపజేసేలా,
నీ సంకల్పం ఆకాశాన్ని తాకేలా...
సాగిపో ముందుకు...ముమ్ముందుకు...
అపరాజితుడిగా... అజేయుడిగా...
అమరుడిగా...

**రచన: కవి రత్న**
**సాహిత్య ధీర**
**సహస్ర కవి భూషణ్**
**పోలయ్య కూకట్లపల్లి**
**అత్తాపూర్, హైదరాబాద్**





# చైనా మంజాలు ప్రాణాంతకం

### : రాష్ట్ర మంత్రి సీతక్క

నవతరం బీరో చీఫ్ : తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మంత్రి సీతక్క ముందస్తుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండుగ అంటేనే పతంగుల పండుగ అని, చిన్నా పెద్దా అందరూ కలిసి పతంగులు ఎగురవేస్తూ ఆనందాన్ని పంచుకుంటారని పేర్కొన్నారు. పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కైట్ ఫెస్టివల్‌ను కూడా నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. అయితే పండుగ వేళ చైనీస్ మాంజా దారాల వాడకం వల్ల ప్రజలు తమ ప్రాణాలు కోల్పోతున్నారని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. మనుషులకే కాకుండా పక్షలకు కూడా చైనీస్ మాంజా దారాలు ప్రాణాంతకంగా మారుతున్నాయని ఆమె పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలంతా చైనీస్ మాంజా దారాలను వాడకూడదని, స్వచ్ఛందంగా వాటిని పూర్తిగా నిషేధించాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. సురక్షతమైన పతంగి దారాలను మాత్రమే వినియోగిస్తూ, పండుగను ఆనందంగా, బాధ్యతాయుతంగా జరుపుకోవాలని ప్రజలకు మంత్రి విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతోనే ప్రమాదాలను నివారించి, పండుగ సంతోషాన్ని అందరూ సురక్షతంగా అనుభవించగలమని మంత్రి తెలిపారు.

# 69వ అండర్--17 బాలుర జాతీయ కబడ్డీ పోటీలు చివరి దశకు

### సెమీఫైనల్‌కు అర్హత సాధించిన జట్లు





భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 10,నవతరం: పినపాక మండలంలోని ఏడూళ్ల బయ్యారం గ్రామంలో పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 69వ అండర్--17 బాలుర జాతీయ కబడ్డీ పోటీలు చివరి అంకానికి చేరుకున్నాయి. శనివారం నిర్వహించిన ప్రీ క్వార్టర్ ఫైనల్స్, క్వార్టర్ ఫైనల్స్ ఉత్కంఠభరితంగా సాగగా, విజయం సాధించిన జట్లు సెమీఫైనల్స్‌కు అర్హత సాధించాయి. శనివారం జరిగిన ప్రీ క్వార్టర్ ఫైనల్ మ్యాచుల్లో విద్యా భారతి జట్టుపై పంజాబ్ జట్టు 57--56తో విజయం సాధించింది. రెండో మ్యాచులో కేరళపై తెలంగాణ జట్టు 62--44తో గెలుపొందింది. మూడో మ్యాచులో ఆంధ్రప్రదేశ్‌పై ఉత్తరప్రదేశ్ జట్టు 70--44తో విజయం సాధించింది. నాలుగో మ్యాచులో గుజరాత్‌పై పుదుచ్చేరి జట్టు 49--44తో గెలిచింది. ఐదో మ్యాచులో మణిపూర్‌పై రాజస్థాన్ జట్టు 55--37తో విజయం సాధించింది. ఆరో మ్యాచులో సీబీఎస్ఈపై కర్ణాటక జట్టు 63--44తో గెలుపొందింది. ఏడో మ్యాచులో మధ్యప్రదేశ్‌పై హర్యానా జట్టు 67--33తో విజయం సాధించింది. ఎనిమిదో మ్యాచులో మహారాష్ట్రపై తమిళనాడు జట్టు 53--40తో గెలిచింది. మధ్యాహ్నం జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచుల్లో పంజాబ్‌పై తెలంగాణ జట్టు 68--46తో విజయం సాధించి సెమీఫైనల్‌కు చేరుకుంది. పుదుచ్చేరిపై ఉత్తరప్రదేశ్ జట్టు 69--45తో గెలిచి సెమీఫైనల్‌కు అర్హత సాధించింది. తమిళనాడుఅబశ్రీశ్రీపై హర్యానా జట్టు 51--50తో స్వల్ప తేడాతో విజయం సాధించి సెమీఫైనల్‌కు చేరుకుంది. ఆదివారం సెమీఫైనల్ మరియు ఫైనల్ మ్యాచులు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# మురిసిన ముగ్గు.. మెరిసిన నేత

### సంక్రాంతి ముగ్గుల పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరైన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్









కుత్బుల్లాపూర్, జనవరి 10, నవతరం: గాజులరామారం డివిజన్ మల్లారెడ్డి నగర్ ఫేస్ – 1 లోని రాజీవ్ గాంధీ చౌక్ వద్ద బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తెలంగాణ సాయి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంక్రాంతి ముగ్గుల పోటీ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడటంలో, ఐక్యతను పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతోగానో ఉపయోగ పడుతాయన్నారు. కాగా సమీప కాలనీలైన మల్లారెడ్డి నగర్ కాలనీ, చెన్నకేశవ నగర్ కాలనీ, ద్వారకా నగర్, యండమూరి, జాస్మిన్ గార్డెన్స్, దేవేందర్ నగర్, మహాదేవపురం, కైసర్ నగర్ టు బిహెచ్కె, కైలాష్ హిల్స్, షిరిడి హిల్స్ ల నుంచి పెద్ద ఎత్తున మహిళలు, యువతులు పాల్గొని ఉత్సాహంగా తమ కళా ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీలకు చెందిన సంక్షమ సంఘం సభ్యులు సికిందర్, దయాకర్ రెడ్డి, నారాయణరెడ్డి, హనుమంత్ రెడ్డి, చందు, డిఎల్ఎన్ చారి, పిట్టల మల్లేష్, ప్రభాకర్ రెడ్డి, సాధుల వేణు, సాజిద్, సందేశ్ రెడ్డి, రమేష్, పాక్స్ మాజీ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, రుద్ర దూలప్ప, ఇబ్రహీం ఖాన్, చిన్నా చౌదరి, నవీన్, ప్రసాద్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.



# ఆల్మంట్ కిడ్ సిరప్ వాడకం నిలిపివేయాలి

### ::: తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ హెచ్చరిక

నవతరం ఖమ్మం భద్రాద్రి జిల్లా : పిల్లలకు వాడే 'ఆల్మంట్ కిడ్ణ సిరప్ వాడకం, విక్రయాలు నిలిపివేయాలని శనివారం తెలంగాణ డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశించింది. దీని వినియోగం ప్రాణాంతకం అంటూ 'స్టాప్ యూజ్ణ నోటీసు జారీచేసింది. ఆల్మంట్ కిడ్ సిరప్ బ్యాచ్ నంబర్ ఏ ఎల్–24002లో ఇథలీన్ గ్లైకాల్ అనే విషపూరిత రసాయనం కల్తీ అయినట్లు గుర్తించారు. ఈ మేరకు కోల్కతాలోని సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ నుంచి హెచ్చరిక అందింది.

# భక్తుల మన్ననలు పొందాలి

### మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి





కుత్బుల్లాపూర్, నవతరం: నియోజకవర్గం 295 డివిజన్ బౌరంపేట్ మల్లన్న గుడి నూతన కమిటీ సభ్యులు మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. కమిటీ సభ్యులకి భూపతి రెడ్డి శుభాకాంక్షలు తెలిపి, దేవస్థాన అభివృద్ధిలో కమిటీ సభ్యులకు ఎప్పుడు అండగా ఉంటానని తెలిపారు. దేవస్థాన నూతన కార్యవర్గం, పెరుగుతున్న జనాభాని దృష్టిలో పెట్టుకొని దేవస్థానం అభివృద్ధికి, ఆధ్యాత్మికతకు పెద్దపీట వేసి భక్తుల మన్ననను పొందాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రెసిడెంట్ పాల్పునూరి పద్మా రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ నాచారం సురేష్ యాదవ్, చింతా మల్లేష్ మరియు సురేందర్ రెడ్డి, యాదిరెడ్డి, బాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మురళి యాదవ్, చింతకింద సురేష్, ఆకుల యాదయ్య, బల్వంత్ రెడ్డి, కుమ్మరి నాగభూషణం, బెమ్మిడి బుచ్చిరెడ్డి, కొమ్ము ప్రశాంత్, మిద్దెల సీతారాం రెడ్డి, కటకం వీరేష్, నవీన్, రాఘవరెడ్డి పాల్గొన్నారు.

# వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా నివాళి

**ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి ఓబన్న స్నేహితుడు భరణాన్ని అధికారులు ఎగ్గొట్టడంతో మొదలైన పోరు. సైరాకు ప్రధాన అనుచరుడు.. ఏడాదిపాటు సమరం గెరిల్లా పద్ధతుల్లో బ్రిటిష్ ఖజానాపై దాడులు నల్లమల కేంద్రంగా పోరాట వ్యూహాలకు పదును**

జగన్నాథకొండ వద్ద పట్టుబడి 39 ఏళ్లకే అమరత్వం రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని తెలుగునాట తొలిసారి సవాల్ చేసిన సైరా... ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి మిత్రుడు, జీవితంలోను, పోరాటంలోను, మరణంలోను స్నేహితుడి వెంట నిలిచిన వీరుడు వడ్డే ఓబన్న నంద్యాల జిల్లాలోని సంజామల మండలం నొస్సం గ్రామానికి చెందిన వడ్డె సుబ్బయ్య, సుబ్బమ్మ దంపతులకు ఓబన్న 1807 జనవరి 11న జన్మించారు. ఉయ్యాలవాడ తాత చెంచుమల్ల జయరామరెడ్డిది ఇదే గ్రామం. ఓబన్న తండ్రి గ్రామ రక్షకునిగా(తలారీ)గా పనిచేసేవారు. ఈ రెండు కుటుంబాల మధ్య మంచి సంబంధాలు ఉండేవి. నరసింహారెడ్డి, ఓబన్నల మిత్రత్వం చిన్ననాడే మొదలై, మరణం వరకు కొనసాగింది. అప్పట్లో గ్రామ రక్షకుల జీతాలను తెల్లదొరలు రద్దుచేశారు. ఉయ్యాలవాడ వంశానికి ఎప్పటినుంచో అందుతున్న భరణాలను ఎగ్గొట్టారు. రైతులపై అధిక పన్నులు విధించారు. కరువు, కాటకాలతో పంటలు పండకపోయినా.. బలవంతంగా రైతులనుంచి శిస్తు వసులు చేసేవారు. వస్తుమార్పిడికి విరుద్ధంగా డబ్బులు కట్టాలంటూ హింసించేవారు. దీనికి వ్యతిరేకంగా 1845లో సైరా.. నరసింహారెడ్డి నాయకత్వంలో ఉద్యమం మొదలైంది. ఆయన వెంట ప్రజలు సాయుధులై నిలిచారు. ఈ ఉద్యమం ఏడాది సాగింది. వడ్డే ఓబన్న తన స్నేహితుడికి బాసటగా ఉద్యమంలో ముందువరుసలో నిలిచారు. ఆయనను ఈ పోరాటానికి సైన్యాధికారిగా సైరా.. ప్రకటించారు. నరసింహారెడ్డి తన అనుచరులతో కలిసి 1846 జూలై 10న కోవెలకుంట్ల సబ్ ట్రెజరీపై దాడి చేశారు. అక్కడినుంచి 3నెలల పాటు, అంటే అక్టోబరు 6 వరకు బ్రిటీష్ పాలకులతో వీరోచితంగా పోరాడారు. అధికారులపై మెరుపు దాడులు సాగించిన తర్వాత నల్లమలలోకి వెళ్లి ఓబన్న నాయకత్వంలో కొత్త దాడులకు వ్యూహరచన సాగించేవారు. దీంతో తెల్లదొరలు ఇతర ప్రాంతాల్లోని బలగాలను రప్పించి అణచివేతను తీవ్రతరం చేశారు. ఇన్‌ఫార్మర్ వ్యవస్థను ఏర్పాటుచేసుకుని పోరాటవీరుల సమాచారం సేకరించారు. సంజామల మండలం గిద్దలూరు గ్రామ సమీపంలోని జగన్నాథకొండ వద్ద నరసింహారెడ్డి, ఓబన్న తమ బలగాలతో ఉన్నట్టు ద్రోహి ఇచ్చిన సమాచారంతో బ్రిటిష్ బలగాలు అక్కడకు పెద్దఎత్తున చేరుకున్నాయి. సైరా సేనలను ఓబన్న.. బ్రిటిష్ సైన్యాన్ని లెఫ్టినెంట్ వాట్సన్, కెప్టెన్ రసూల్ నడిపారు. 1846 అక్టోబరు 6న జగన్నాథకొండ వద్ద భీకర పోరాటం సాగింది. నరసింహారెడ్డి అనుచరుల్లో చాలామంది మరణించారు. అయినా, ఓబన్న, సైరా.. చివరివరకు పోరాడారు. ముందుగా వడ్డే ఓబన్న వీరమరణం పొందారు. అప్పటికి ఆయన వయసు 39 ఏళ్లు. ఆ తర్వాత నరసింహారెడ్డిని బందీగా పట్టుకుని కోవెలకుంట్లలో గుమ్మానికి ఉరితీశారు.

ఆ వడ్డే ఓబన్న జయంతి నేడు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆయనను స్వాతంత్ర సమరయోధునిగా గుర్తించింది.

- కప్పాటి పాండురంగా రెడ్డి
తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు
రంగారెడ్డి జిల్లా గ్రంథలయ సంస్థ మాజీ చైర్మన్



# కొత్త దాడి



### (నవతరందినపత్రిక సంపాదకీయం)

ప్రపంచ రాజకీయ వేదికపై అమెరికా మరోసారి తన అసలు స్వరూపాన్ని స్పష్టంగా బయటపెట్టింది.అరవై ఆరు అంతర్జాతీయ సంస్థలనుంచి,ఒప్పందాల నుంచి వైదొలుగుతున్నట్టు ట్రంప్ ప్రభుత్వం ప్రకటించింది.

ముఖ్యంగా ఐరాస ఆధ్వర్యంలోని ఐక్యరాజ్యసమితి జనాభా నిధి (యూఎన్ఎఫ్‌పిఎ) నుంచి తప్పుకోవడం, వాతావరణ మార్పులపై అంతర్జాతీయ ఒప్పంద వ్యవస్థను పక్కనబెట్టడం వంటి నిర్ణయాలు కేవలం పాలనాపరమైన చర్యలు కావు. అమెరికా సామ్రాజ్యవాద రాజకీయాలు ఎదుర్కొంటున్న లోతైన సంక్షభానికి సంకేతాలు.

చాలామంది చెబుతున్నట్టు ఇది ”వెనుకడుగు” కాదు, ”కొత్త దాడి.” సామ్రాజ్యవాదం తన ఆధిపత్యాన్ని నిలబెట్టు కునేందుకు ఉపయోగించే సాధనాలను మార్చుకుంటున్న దశ ఇది.

అంతర్జాతీయ సంస్థలు ఇక పూర్తిగా తమ ప్రయోజనాలకు సేవ చేయడం లేదని భావించినప్పుడు, వాటిని పక్కనబెట్టి నేరుగా శక్తి, మార్కెట్, సైనిక బలంపై ఆధారపడటమే ఈ వ్యూహం. అంటే నియమాల రాజకీయానికి బదులుగా బల రాజకీయానికి మారడం.

నిజానికి ఐక్యరాజ్యసమితేమీ ప్రపంచ ప్రజల స్వతంత్ర సంకల్పానికి ప్రతిరూపం కాదు.రెండో ప్రపంచ యుద్ధం తర్వాత,సామ్రాజ్యవాద శక్తుల మధ్య జరిగిన రాజకీయ రాజీ ఫలితమది.

భద్రతా మండలిలోని శాశ్వత సభ్యత్వం,వీటో అధికారం.. ఇవన్నీ ఐక్యరాజ్య సమితిని సమానదేశాల సమాఖ్యగా కాకుండా,బలమైన దేశాల ఆధిపత్య వ్యవస్థగానే చూపిస్తాయి.

అయినప్పటికీ వలస విముక్తి ఉద్యమాలు,నాటి బలమైన సోషలిస్టు శిబిరం,మూడో ప్రపంచ దేశాల పోరాటాల వల్ల మానవ హక్కులు,ఆరోగ్యం, మహిళల హక్కులు, వాతావరణ పరిరక్షణ వంటి అంశాల్లో కొంత ప్రజాపక్ష పాత్ర అది పోషించాల్సి వచ్చింది.

ఇదే ఇప్పుడు అమెరికాకు అసౌకర్యంగా మారింది. అమెరికా ఇప్పటికీ అతి పెద్ద సైనిక శక్తి,ప్రధాన ఆర్థిక శక్తులలో ఒకటి.అయినా అంతర్జాతీయ సంస్థల నుంచి వెనక్కి తగ్గుతోంది. కారణం స్పష్టం.ఒకప్పుడు అమెరికా చెప్పిందే అంతర్జాతీయ నిర్ణయం.

ఇప్పుడు ప్రపంచ రాజకీయ సమతుల్యత మారుతోంది. చైనా,రష్యా వంటి శక్తులు ఎదుగుతున్నాయి. మూడో ప్రపంచ దేశాలూ స్వతంత్ర స్వరం వినిపిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో అమెరికా ముందు రెండు మార్గాలే ఉన్నాయి.

నియమాలను అంగీకరించడం లేదా తిరస్కరించడం. అమెరికా రెండో మార్గాన్ని ఎంచుకుంది.ఇది ట్రంప్ వ్యక్తిగత మొండితనం కాదు.సామ్రాజ్యవాద రాజకీయాల్లో చోటుచేసుకుంటున్న నిర్మాణాత్మక మార్పు.

రెండో ప్రపంచ యుద్ధం తర్వాత అమెరికా తన ఆధిపత్యాన్ని సైనిక చర్యలకంటే ఈ అంతర్జాతీయ సంస్థలు, ఒప్పందాల ద్వారానే నిర్మించింది. కానీ ఇప్పుడు ఆ వ్యవస్థలే అమెరికాకు బంధనాలుగా మారాయి. అందుకే వాటిని తెంచుకోవటం, చింపేయడరౌ ఇదే కొత్త వ్యూహం.

అంతర్జాతీయ సంస్థల నుంచి అమెరికా వైదొలగడం అంటే ప్రపంచ సమస్యల పరిష్కారం నుంచి తప్పుకోవడం మాత్రమే కాదు, వాటిని ఏకపక్షంగా, కార్పొరేట్ ప్రయోజనాలకు అనుకూలంగా మలచుకోవాలన్న బరితెగింపుకు పూనుకోవడం.

వాతావరణ ఒప్పందాల తిరస్కరణ అంటే ప్రకృతిని మరింత నిర్దాక్షణ్యంగా దోచుకునే స్వేచ్ఛను కోరుకోవడం. యూఎన్ఎఫ్‌పిఎ నుంచి బయటపడటం అంటే మహిళల,పిల్లల,పేద దేశాల ఆరోగ్య హక్కులను పెట్టుబడికి తాకట్టు పెట్టడం.

ఇంతకాలం అమెరికా ”మానవ హక్కులు”, ”ప్రజాస్వామ్యం”, ”అంతర్జాతీయ నియమాలు” అనే నైతిక తెరవెనుక తన అసలు ముఖాన్ని దాచుకుంది. ఇప్పుడు ఆ తెర కూడా అవసరం లేదన్న భావన కనిపిస్తోంది.

ఇది ఆత్మవిశ్వాసం కాదు.సంక్షభంలో పడిన శక్తి లక్షణం. డిప్లమసీ స్థానంలో దబాయింపు,సహకారం స్థానంలో బెదిరింపు.. అంటే నియమాల స్థానంలో బలమే చివరిభాషగా మారుతోంది.

దీని ప్రభావం ప్రపంచమంతా పడుతుంది. ”అంతర్జాతీయ బాధ్యతలు అవసరం లేదు,దేశ ప్రయోజనాల పేరుతో ఏదైనా చేయొచ్చు” అన్న సందేశం మితవాద,జాతీయ వాద శక్తులకు ప్రోత్సాహంఇస్తుంది.

వాతావరణ సంక్షభం,శరణార్థుల సమస్య, మహమ్మారుల వంటి సరి హద్దులు లేని సమస్యలకు ఏకపక్ష పరిష్కారాలు సాధ్యం కావు.అయినా కూడా అమెరికా అదే దిశలో నడుస్తోంది.

అయితే, అమెరికా వెనక్కి తగ్గినచోట చైనా,రష్యా వంటి శక్తులు ఆ ఖాళీని నింపే ప్రయత్నం చేస్తాయా? అన్నది ప్రస్తుతానికి ప్రశ్నగానే మిగిలి ఉంటుంది. కాకపోతే ఒక విషయం మాత్రం స్పష్టరౌ ప్రపంచం ఇక ఒకేశక్తి ఆదేశాలతో నడిచే దశను దాటిపోయింది.

ఈ పరిస్థితుల్లో ప్రజాపక్ష అంతర్జాతీయ సహకారాన్ని బలోపేతం చేయాలా? లేక కొత్త ఆధిపత్యాలకు తలవంచాలా? అన్న రాజకీయ ఎంపిక మూడో ప్రపంచ దేశాల ముందున్నది. ఐక్యరాజ్య సమితి సంపూర్ణ ప్రజాస్వామ్య సంస్థ కాకపోయినా, ఇప్పుడు దాన్ని వదిలేయడం సామ్రాజ్య వాదానికే లాభం.దాన్ని మరింత ప్రజాపక్షంగా మార్చేందుకు పోరాడటమే ఇప్పుడు ప్రపంచం ముందున్న లక్ష్యం.మొత్తంగా ఈ పరిణామంలో గుర్తించాల్సిన సత్యమేమి టంటే.. ఇది ”అమెరికా వెనుకడుగు” కథ కాదు. ఇది సంక్షభంలో ఉన్న సామ్రాజ్యవాదం ముసుగు తొలగించుకుని ముందుకు వస్తున్న కథ.

ఈ మార్పును కేవలం ట్రంప్ వ్యక్తిత్వానికి కట్టబెట్టడ మంటే అసలు ప్రమాదాన్ని గుర్తించకపోవడమే. అంతిమంగా ఈ ‘కొత్త దాడి’ వ్యూహానికి ప్రపంచ ప్రజలు ఎలా ప్రతిస్పందిస్తారు? ఐక్యతను బలోపేతం చేస్తారా? లేక బలమైనవారి ముందు తలవంచుతారా? ఈ ఎంపికలే ప్రపంచ రాజకీయ దిశను నిర్ణయిస్తాయి.




## హ్యుందాయ్ వెన్యూ సరికొత్త వెర్షన్

### ధర రూ. 7.89 లక్షల నుంచి ప్రారంభం

న్యూఢిల్లీ: ఆటోమొబైల్ దిగ్గజం హ్యుందాయ్ తాజాగా తమ కాంపాక్ట్ ఎస్‌యూవీ వెన్యూకి సంబంధించిన కొత్త వెర్షన్‌ను ప్రవేశపెట్టింది. దీని ధర రూ. 7.89 లక్షలనుంచి ప్రారంభమవుతుంది. లేటెస్ట్ వెన్యూని అభివృద్ధి చేయడంపై రూ. 1,500 కోట్లు ఇన్వెస్ట్ చేసినట్లు, పుణేలో కొత్తగా ప్రారంభించిన ప్లాంటులో మాత్రమే దీన్ని ఉత్పత్తి చేయనున్నట్లు పేర్కొంది. 2028 నాటికి ఈ ప్లాంటు స్థాపిత సామర్థ్యం 2.5 లక్షల యూనిట్లుగా ఉంటుందని హ్యుందాయ్ మోటార్ ఇండియా చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, వచ్చే ఏడాది జనవరిలో ఎండీ, సీఈవోగా బాధ్యతలు చేపట్టనున్న తరుణ్ గర్గ్ తెలిపారు. ఇప్పటివరకు 7 లక్షలకు పైగా వెన్యూ వాహనాలను విక్రయించినట్లు చెప్పారు. దేశీయంగా కస్టమర్లు చిన్న కార్లకు తగ్గకుండా కాంపాక్ట్ ఎస్‌యూవీలకు అప్‌గ్రేడ్ అవుతున్నారని గర్గ్ చెప్పారు. తమ మొత్తం అమ్మకాల్లో ఎస్‌యూవీల వాటా 71 శాతంగా ఉందని, 2030 నాటికి ఇది 80 శాతానికి చేరుతుందని ఆయన పేర్కొన్నారు. 2030 నాటికి రూ. 45,000 కోట్ల పెట్టుబడులతో, 26 కార్లను ప్రవేశపెట్టాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది.

## రూ.కోటితో ఉల్లాసంగా విశ్రాంత జీవనం

### పది మందిలో ఏడుగురి అభిప్రాయం

### విశ్రాంత నిధిపై అవగాహన ఇప్పటికీ తక్కువే

### యాక్సిస్ మ్యాక్స్ లైఫ్ ఐరిస్ సర్వేలో వెల్లడి

న్యూఢిల్లీ: పదవీ విరమణ (రిటైర్మెంట్) తర్వాత సౌకర్యవంతమైన జీవనానికి రూ.కోటి సరిపోతుందని మెజారిటీ ప్రజలు భావిస్తున్నారు. ప్రతి పది మందికి గాను ఏడుగురు ఇదే అభిప్రాయంతో ఉన్నారు. అయితే విశ్రాంత జీవన అవసరాలకు ఎంత నిధి కావాలన్న విషయమై ఇప్పటికీ అవగాహనన తక్కువగానే ఉందని యాక్సిస్ మ్యాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్ నిర్వహించిన ఇండియా రిటైర్మెంట్ ఇండెక్స్ అధ్యయనం ‘ఐరిస్ 5.0’లో తెలిసింది.

- ఐరిస్ ఇండెక్స్ స్కోరు 2022లో 44గా ఉంటే 2025లో 48కి చేరింది. ఈ సూచీ రిటైర్మెంట్ సన్నద్ధతను సూచిస్తుంది. నిజానికి గతేడాది 49 పాయింట్ల స్థాయిలో ఉండగా, అక్కడి నుంచి ఒక పాయింట్ తగ్గినట్టు తెలుస్తోంది.
- ఆరోగ్యపరమైన సన్నద్ధత మెరుగుపడింది. పదవీ విరమణానంతరం సురక్షిత జీవనానికి ఆరోగ్యంపై దృష్టి పెట్టాల్సిన అవసరాన్ని గుర్తిస్తున్నారు.
- 25%-%65 ఏళ్ల వసులోని 2,242 మంది అభిప్రాయాలను సర్వేలో భాగంగా తెలుసుకున్నారు. వీరిలో 50 శాతం మంది వేతన జీవులు కాగా, మిగిలిన వారు స్వయం ఉపాధిపై ఆధారపడి ఉన్నారు.
- ఆర్జన ఆరంభమైన వెంటనే లేదా 35 ఏళ్లలోపే రిటైర్మెంట్ ప్రణాళిక మొదలు కావాలని 50 శాతం మంది చెప్పారు.
- తమ విశ్రాంత జీవన ప్రణాళికను ఎలా ఆరంభించాలన్న దానిపై కొందరు అయోమయాన్ని ఎదుర్కొంటున్నారు. వీరికి విశ్వసనీయమైన సలహాలు అవసరమని ఈ సర్వే పేర్కొంది.
- “వివేకమైన, సమగ్రమైన పదవీ విరమణ ప్రణాళిక వైపు స్పష్టమైన మార్పును ఐరిస్ 5.0 సూచిస్తోంది. ఆరోగ్యం పట్ల నేడు మంచి అవగాహన పెరుగుతోంది. ఉత్పత్తులపై అవగాహన, స్థిరమైన ఆర్థిక విశ్వాసం కనిపిస్తోంది”అని యాక్సిస్ మ్యాక్స్‌లైఫ్ ఇన్సూరెన్స్ ఎండీ, సీఈవో సుమిత్ మదన్ తెలిపారు.

## ఈపీఎఫ్‌వో భారీ మార్పునకు సన్నద్ధం!




ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ భారీ మార్పునకు సన్నద్ధమవుతోంది. ఈపీఎఫ్, ఈపీఎస్ అర్హత కోసం జీతం పరిమితిని పెంచే ప్రతిపాదనపై చర్చించడానికి సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ వచ్చే డిసెంబర్ లేదా జనవరిలో సమావేశం కానుంది. ప్రస్తుతం, నెలకు బేసిక్ వేతనం రూ .15,000 వరకు (డీఏతో కలిపి) ఉన్న ఉద్యోగులు మాత్రమే తప్పనిసరిగా ఉద్యోగుల భవిష్య నిధి (ఈపీఎఫ్), ఎంప్లాయిస్ పెన్షన్ స్కీమ్ (ఈపీఎస్) పరిధిలోకి వస్తారు. ఈపీఎఫ్‌వో ఇప్పుడు ఈ పరిమితిని రూ .25,000 లకు పెంచాలని యోచిస్తోంది. ఇది 2014 అనంతరం అంటే దాదాపు 11 ఏళ్ల తర్వాత భారీ మార్పు కాబోతోంది. ఇది అమల్లోకి వస్తే భారతదేశ శ్రామిక శక్తిలో చాలా మంది ఈపీఎఫ్ ఈపీఎస్ ప్రయోజనాలను పొందుతారు. అంటే ఇప్పుడు పదవీ విరమణ, పెన్షన్ భద్రత కోల్పోతున్న లక్షలాది మంది మళ్లీ వాటి పరిధిలోకి వస్తారు. ప్రస్తుత వ్యవస్థ ఎలా పనిచేస్తుందంటే.. ఉద్యోగి, యాజమాన్యం ఇద్దరూ ఉద్యోగి నెలవారీ బేసిక్ జీతంలో 12 శాతం ప్రావిడెంట్ ఫండ్‌కు జమ చేస్తారు. ఇక్కడ యాజమాన్యం వాటా మళ్లీ విభజిస్తారు. 3.67 శాతం ఈపీఎఫ్‌కు వెళు తుంది. 8.33 శాతం ఈపీఎస్‌కు కేటాయిస్తారు. ఇక నెలవారీ జీతంలో బేసిక్ పే రూ .15,000 దాటినవారికి ఈపీఎఫ్ కవరేజీ తప్పనిసరి కాదు. అంటే ఈపీఎఫ్ కవరేజీ కావాలంటే తీసుకోవచ్చు. వద్దనుకుంటే విరమించుకోవచ్చు. ఈపీఎఫ్ఓ ఇప్పటికే దేశవ్యాప్తంగా 7.6 కోట్ల క్రియాశీల సభ్యులతో రూ .26 లక్షల కోట్ల భారీ నిధిని నిర్వహిస్తోంది. ఈ మార్పు ఇప్పటికే ఆలస్యమయ్యాయని, కార్మిక మంత్రిత్వ శాఖ అధికారులు అంటున్నారు. జీతాలతోపాటు ద్రవ్యోల్బణం పెరుగుతూనే ఉన్న నేపథ్యంలో పాత నిబంధనలు నేటి వాస్తవికతకు సరిపోవు. కొత్త పరిమితి అమల్లోకి వస్తే మరింత మంది కార్మికులకు పదవీ విరమణ అనంతర రక్షణను పొందడానికి సహాయపడుతుంది.

## ఒకటే బ్రాండ్.. లక్ష మంది కొన్నారు!



2020లో ఎంజీ మోటార్ కంపెనీ.. జెడ్ఎస్ ఈవీ కారును లాంచ్ చేయడంలో ఎలక్ట్రిక్ వాహన విభాగంలోకి అడుగుపెట్టింది. అప్పటి నుంచి ఈ సంస్థ ఒక లక్ష కంటే ఎక్కువ ఈవీలను విక్రయించి, అమ్మకాల్లో సరికొత్త మైలురాయిని చేరుకున్నట్లు %జీూఔ వీ+% మోటార్ ఇండియా ప్రకటించింది. ప్రారంభంలో జెడ్ఎస్ ఈవీను లాంచ్ చేసిన.. ఎంజీ మోటార్ కంపెనీ, ఇప్పుడు కామెట్ ఈవీ, విండ్సర్ ఈవీలను లాంచ్ చేసి, మార్కెట్లో విక్రయిస్తోంది. ఇవి కూడా ప్రతి నెలా ఉత్తమ అమ్మకాలను పొందుతున్నాయి. కంపెనీ మొత్తం అమ్మకాల్లో.. ప్రస్తుతం 70-80 శాతం ఎలక్ట్రిక్ వాహనాలే ఉన్నాయని సంస్థ స్పష్టం చేసింది.

భారతదేశ ఎలక్ట్రిక్ వాహనాల మార్కెట్లో 26 శాతం వాటాను కలిగిన ఎంజీ మోటార్ 2024 చివరి నాటికి 34 శాతానికి పెరిగింది. కాగా కంపెనీ 2025 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు 26640 ఎలక్ట్రిక్ కార్లను విక్రయించింది. ఇది అంతకు, ముందు సంవత్సరంతో పోలిస్తే 220 శాతం ఎక్కువ కావడం గమనార్హం.ఎంజీ మోటార్ ఎలక్ట్రిక్ వాహన విభాగంలో.. జెడ్ఎస్ ఈవీ, కామెట్ ఈవీ, విండ్సర్ ఈవీ వంటివి మాత్రమే కాకుండా, ఎం9 అనే ప్రీమియం ఎంపీవీ కూడా ఉంది. దీని ప్రారంభ ధర రూ. 69.90 లక్షలు (ఎక్స్ షోరూమ్). ధర కొంత ఎక్కువగా ఉండటం వల్ల అమ్మకాలను ఇది దోహదపడనప్పటికీ.. లగ్జరీ ఎలక్ట్రిక్ కారు కావాలనుకునే వారికి ఇది మంచి ఎంపిక అవుతుంది.




## అనిల్ అంబానీకి మరిన్ని చిక్కులు.. ఇక మరో దర్యాప్తు

అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ గ్రూప్ చుట్టూ ఉచ్చు మరింత బిగిసింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ), సీబీఐ, సెబీల తర్వాత తాజాగా కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల శాఖ కూడా రంగంలోకి దిగింది. రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, రిలయన్స్ కమ్యూనికేషన్స్, రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్, సీఎల్?ఈ ప్రైవేట్ లిమిటెడ్ తో సహా పలు గ్రూప్ కంపెనీల ద్వారా నిధుల మళ్లింపుపై కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ దర్యాప్తును ప్రారంభించింది. రూ.17,000 కోట్ల బ్యాంక్ రుణాలు దారి మళ్లించినట్లు అనిల్ అంబానీ సంస్థలు ఆరోపణలు ఎదుర్కొంటున్నాయి. పెద్ద ఎత్తున నిధులను దారి మళ్లించడం, కంపెనీల చట్టం కింద తీవ్ర ఉల్లంఘనలకు పాల్పడినట్లు ప్రాథమికంగా గుర్తించిన కార్పొరేట్ వ్యవహారాల శాఖ.. ఈ కేసును తీవ్రమైన మోసాలపై దర్యాప్తు చేసే ‘సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేన్ ఆఫీస్ (%ూఖీ×ూ%)కు బదిలీ చేసినట్లు తెలిపింది. ఈ ఎస్ఎఫ్ఐవో దర్యాప్తు చేసి సీనియర్ మేనేజ్‌మెంట్ స్థాయిలో బాధ్యులను గుర్తించనుంది. దీని ఫలితంగా తదుపరి చర్యలు ఉండనున్నాయి.అప్పుల్లో కూరుకుపోయిన అనిల్ అంబానీ గ్రూప్ సంస్థలపై ఇప్పటికే ఈడీ, సీబీఐ, సెబీ విచారిస్తున్నాయి. ఈ వారం ప్రారంభంలోనే రిలయన్స్ గ్రూప్ సంస్థలకు చెందిన దాదాపు రూ .7,500 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది.



## అలా అంటే కుదరదు కదా!

"నా సినీ ప్రయాణంలో ప్రేమకథలు చాలానే ఉన్నాయి. కానీ ఓ నటిగా నాకు 'తెలుసు కదా' ఇచ్చిన అనుభవం వేరు" అన్నారు కథానాయిక రాశీ ఖన్నా. యువ కథానాయకుడు సిద్ధు జొన్నలగడ్డతో కలిసి ఆమె నటించిన చిత్రమే 'తెలుసు కదా'. శ్రీనిధి శెట్టి మరో కథానాయిక. నీరజ కోన దర్శకులుగా పరిచయం అవుతున్నారు. టి.జి.విశ్వప్రసాద్ నిర్మించిన ఈ చిత్రం ఈనెల 17న ప్రేక్షకుల ముందుకొస్తున్న సందర్భంగా రాశీఖన్నా శనివారం హైదరాబాద్‌లో విలేకర్లతో మాట్లాడుతూ... "నేను ఇప్పటివరకూ తెరపై చూడని ఓ సరికొత్త కథాంశంతో రూపొందిన సినిమానే... 'తెలుసు కదా'. ముక్కోణపు ప్రేమకథే. అయినా ఇందులో ఒక విభిన్నమైన అంశం ఉంది. అదేమిటో తెరపైనే చూసి ఆస్వాదించాలి. నీరజ ఈ కథ చెప్పినప్పుడే నేను చాలా ఆశ్చర్యపోయా. పీపుల్ మీడియా ఫ్యాక్టరీలో నాకు ఇది రెండో చిత్రం. సినిమాకి ఏది కావాలో అది పక్కాగా సమకూర్చే నిర్మాత టి.జి.విశ్వప్రసాద్. చిత్ర పరిశ్రమలో ఏదైనా సరే, దానంతట అదే జరగాల్సిందే. మనం ప్రణాళిక వేసుకున్నంత మాత్రాన అలాగే జరుగుతుందని లేదు. నా దగ్గరికి వచ్చిన కథల్లో ఏది బాగుందనిపిస్తే, వాటిని ఎంపిక చేసుకుని ప్రయాణం చేస్తుంటా. నాకు పురాణాల నేపథ్యంలో కథలంటే ఇష్టం, హారర్ నేపథ్యమున్న కథల్లో నటించడం అన్నా, చూడటం అన్నా ఎంతో ఇష్టం. అలాగని అలాంటి కథల్లోనే నేను నటిస్తానని కూర్చుంటే కుదరదు కదా. ఎప్పుడు ఏ పరిశ్రమలో సినిమాలు చేస్తానన్నది కూడా నా చేతుల్లో ఉండదు. తెలుగులో పవన్‌కల్యాణ్ సినిమా 'ఉస్తాద్ భగత్‌సింగ్' కోసం దర్శకుడు హరీష్‌శంకర్ ఫోన్ చేయగానే మరో మాట లేకుండా సినిమాకి అంగీకారం చెప్పా. ఆ తర్వాతే కథ విన్నా. పవన్‌కల్యాణ్‌తో కలిసి నటించడం గొప్ప అనుభవం.



## వాళ్లందరి కోసం 'కె - ర్యాంప్' చేశా!

కిరణ్ అబ్బవరం : "కొత్త రకమైన స్క్రిప్ట్ కోసమే 'క' సినిమా చేశా. 'కె - ర్యాంప్' మాత్రం నన్ను అభిమానించే ప్రతి ఒక్కరి కోసం చేసిన సినిమా. నా పాత్ర నేటి తరానికి చాలా దగ్గరగా ఉంటుంది" అన్నారు కిరణ్ అబ్బవరం. ఆయన కథానాయకుడిగా... జైన్స్ నాని దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రమే 'కె - ర్యాంప్'. రాజేశ్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. దీపావళి సందర్భంగా ఈ నెల 18న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకొస్తోంది. శనివారం హైదరాబాద్‌లో ట్రైలర్ ఆవిష్కరణ వేడుక జరిగింది. ఈ సందర్భంగా కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ "ఆవేశంలో యువతరం ఎలా మాట్లాడుతుందో, అలాగే ఇందులో మాట్లాడుతుంటా. ఆ సంభాషణలతో ఎవ్వరికీ ఇబ్బంది ఉండదు. థియేటర్లలో గట్టిగా నవ్వుకుంటారు. కుటుంబం మొత్తానికీ వినోదాన్ని పంచుతుంది. మా సినిమాలతోపాటు, ఈసారి దీపావళికి విడుదలవుతున్న మిగతా చిత్రాలూ విజయం సాధించాలని కోరుకుంటున్నా" అన్నారు. ఈ కార్యక్రమంలో నరేశ్ వీకే, రాజేశ్ దండా, దర్శకుడు జైన్స్ నాని, రచయిత రవి, ఛాయాగ్రాహకుడు సతీశ్ రెడ్డితోపాటు ఇతర చిత్రబృందం పాల్గొంది.



## అంతటి రాజమౌళి నిరాశపడిన వేళ..

ఎస్.ఎస్.రాజమౌళి కేవలం పేరు మాత్రమే కాదు.. ఇదొక బ్రాండ్. ఆయన మేకింగ్, టేకింగ్‌తో భారతీయ సినిమా, ముఖ్యంగా తెలుగు సినిమాను ప్రపంచవ్యాప్తం చేశారు. ఇన్నేళ్ల సుదీర్ఘ సినీ కెరీర్‌లో ఆయన అపజయం అంటూ చూడలేదు. కానీ, తాను తీసిన ఓ సినిమా విడుదల సందర్భంగా వచ్చిన టాక్ విని నిరాశకు గురయ్యారట. అవును.. మీరు చదివింది నిజమే. ఓ ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని జక్కన్నే స్వయంగా పంచుకున్నారు."బాహుబలి: ది బిగినింగ్' విడుదలైన రోజున వచ్చిన టాక్ విని చాలా నిరాశకు గురయ్యా. అది తొలి పాన్ ఇండియా ఫిల్మ్. తెలుగుతో సహా దక్షిణాది భాషలతో పాటు, ఉత్తరాదిలోనూ విడుదల చేశాం. అమెరికా, యూఏఈ సహా ప్రపంచవ్యాప్తంగా పలు భాషల్లో తీసుకొచ్చాం. ఈ మూవీకి సంబంధించి మాకు ప్రధాన ఆదాయ వనరు తెలుగు రాష్ట్రాలే. ఇక్కడినుంచే ఎక్కువ కలెక్షన్లు వస్తాయని అనుకున్నాం. అమెరికా సహా ఇతర దేశాల్లో మూవీ బాగుందని టాక్ వినిపించింది. కానీ, తెలుగులో షో పడగానే నెగెటివ్ టాక్ బయటకు వచ్చింది. ఫిల్మ్ ఇండస్ట్రీలోనే అతిపెద్ద ఫ్లాప్ మూవీ అని ప్రచారం జరిగింది. ఆ సమయంలో నేను చాలా బాధపడ్డా. ఎందుకంటే నన్ను నమ్మి నా నిర్మాతలు ప్రసాద్ దేవినేని, శోభు యార్లగడ్డ నాతో మూడేళ్ల పాటు ప్రయాణం చేయడమే కాదు, 'బాహుబలి'పై ఎంతో ఖర్చు చేశారు. వారిని ఎలా బయటకు తీసుకురావాలో నాకు అర్థం కాలేదు. ఆ తర్వాత నెమ్మదిగా పాజిటివ్ టాక్ మొదలై, 'బాహుబలి2'పై అంచనాలను పెంచింది" అని రాజమౌళి చెప్పుకొచ్చారు. తాను నిత్య విద్యార్థినని ఎప్పుడూ ఏదోఒకటి నేర్చుకుంటూనే ఉంటానని ఆ సందర్భంగా పంచుకున్నారు. హాలీవుడ్ మేకర్స్ ప్రణాళిక, నిర్వహణ, పని ప్రదేశం, పని సమయం ఇవన్నీ తనకెంతో ఇష్టమని తెలిపారు. తన జీవితంలో ముగ్గురు వ్యక్తులు ఎప్పుడూ స్ఫూర్తి నింపుతారని అన్నారు. 'కష్టపడి పని చేస్తూ, నియమబద్ధ జీవితం గడిపే విషయంలో రామోజీరావుగారు నాకు స్ఫూర్తి. అలాగే, ఎన్ని అవాంతరాలు, ఆకర్షణలు ఉన్నా నిజాయతీ మార్గంలో నడిచే డాక్టర్ జయప్రకాశ్ నారాయణగారు, ఆ తర్వాత అమూల్ ఫౌండర్ డాక్టర్ కురియన్‌లు నాకు స్ఫూర్తి" అని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం మహేశ్‌బాబు కథానాయకుడిగా రాజమౌళి ఓ యాక్షన్ అడ్వెంచర్ మూవీ చేస్తున్నారు. ప్రస్తుతం ఈ మూవీ చిత్రీకరణ దశలో ఉంది. మరోవైపు 'బాహుబలి' చిత్రాలను కలిపి 'బాహుబలి: ది ఎపిక్' పేరుతో అక్టోబరు 31న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు.

చైన మాంజా వద్దు
ప్రజల, పక్షుల. ప్రాణాలు తియ్యవద్దు
చైన మాంజా అమ్మిన, కొన్నా నేరమే జైలు శిక్షతో పాటు జరిమానా



చైన మాంజా అమ్మినవారిని పట్టించినచో వారికి 1000/- బహుమతి
ఇట్లు... మీ కోల రవిందర్ ముదిరాజ్ పర్యావరణ ప్రేమికుడు సామాజిక వేత్త
సెల్:9849354039

WANTED REPORTERS
నవతరం
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ కావాలన్న కోరిక ఉందా...
ఐతే నవతరం మీ కోసం అద్భుతమైన అవకాశం కల్పిస్తుంది.
వివరాలకు : 9618907705
navataramtelugudaily@gmail.com

Navataram Telugu Daily Owned and Published by Sirigiri Varadaraju, RNI No: APTEL/2018/76747,
Dr. Narsimlu Yellampally - Bureau Chief, Telangana, 9618907705, email: pressmanbharat@gmail.com, Telangana State
Corporate Office: Plot No. A/9, Phase -1, Alwyn Colony, Kukatpally, Hyderabad - 72, Telangana, India. website: https://navatharam.com